## DSC: 2E: 5.2 - GOODS & SERVICE TAX FUNDAMENTALS

**Unit I**: Introduction: Overview of GST - Concepts – Limitations of VAT – Justification of GST Need for Tax Reforms - Advantages at the Central Level and State Level on introduction of GST

**Unit II**: GST:Principles – Models of GST: Austrlian, Candian, Kelkar-Shah – BagchiPoddar – Comprehensive structure of GST model in India: Single, Dual GST– Transactions covered under GST.

**Unit-III**:Taxes and Duties: Subsumed under GST - Taxes and Duties outside the purview of GST: Tax on items containing Alcohol – Tax on Petroleum products - Tax on Tobacco products - Taxation of Services

**Unit-IV:** Inter-State Goods and Services Tax: Major advantages of IGST Model – Interstate Goods and Service Tax: Transactions within a State under GST – Interstate Transactions under GST - Illustrations.

**Unit-V:** Time of Supply of Goods & Services: Value of Supply - Input Tax Credit – Distribution of Credit -Matching of Input Tax Credit - Availability of credit in special circumstances- Cross utilization of ITC between the Central GST and the State GST.

**References:**


1. Goods and Services Tax in India – Notifications on different dates.
2. GST Bill 2012.
3. Background Material on Model GST Law, Sahitya Bhawan Publications, Hospital Road, Agra - 282 003.
4. The Central Goods and Services Tax Act, 2017, NO. 12 OF 2017 Published by Authority, Ministry of Law and Justice, New Delhi, the 12thApril, 2017.

# UNIT - I

## GST పరిచయము

1. భారతదేశములో GST కు ముందు ఉన్న పరోక్ష పన్ను విధానమును వివరింపుము.

A. భారత దేశము వేగముగా అభివృద్ధి చెందుతున్న దేశము. దీనిలో సమర్థవంతమైన పన్ను విధానము అమలులో వున్నది. పన్నులను విధించటం ద్వారా వచ్చే ఆదాయము ప్రభుత్వమునకు అతి పెద్ద ఆదాయ వనరుగా చెప్పవచ్చును. దీనిని దేశ ఆర్థికాభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు వినియోగిస్తారు. భారతదేశములో పన్నులను కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి. పన్నులు చట్టము చేత ఆమోదించిన తరువాతనే ప్రభుత్వాలు ప్రజలపైన విధిస్తారు.

కేంద్ర ప్రభుత్వము కస్టమ్స్ సుంకం, ఆదాయ పన్ను, సేవా పన్ను మరియు ఎక్సైజ్ సుంకము విధిస్తారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ ఆదాయముపై పన్ను, వృత్తి పన్ను, విలువ ఆధారిత పన్ను (VAT), రాష్ట్ర ఎక్సైజ్ సుంకం, స్టాంపు డ్యూటీ, మొదలగు వాటిని విధిస్తుంది. స్థానిక సంస్థలు ఆక్ట్రాయ్ పన్ను, ఆస్తి పన్ను, నీటి పన్ను ఇతర పన్నులను విధిస్తాయి.

## భారత దేశములో పన్ను విధానము :

భారత దేశములో పన్ను విధానము సమాఖ్య రూపములో ఉన్నది. అనగా పన్నును రెండు రకాలుగా విభజించారు. GST కు ముందు ఉన్న ఈ పన్ను విధానమును క్రింది diagram ద్వారా చూడవచ్చును.

**పన్నులు**

- ప్రత్యక్ష పన్ను
  - ఆదాయ పన్ను
  - సంపద పన్ను
  - బహుమతి పన్ను
- పరోక్ష పన్ను
  - కస్టమ్స్ డ్యూటీ
  - ఎక్సైజ్ డ్యూటీ
  - VAT
  - సేవా పన్ను
  - ప్రవేశ పన్ను
  - అమ్మకపు పన్ను
  - వినోద పన్ను
  - ఆక్ట్రాయ్ పన్ను

**ప్రత్యక్ష పన్ను :** ప్రత్యక్ష పన్ను వ్యక్తులపై వ్యాపార సంస్థలపై విధించబడుతుంది. ప్రభుత్వము వీరి నుండి ప్రత్యక్షముగా వసూలు చేస్తుంది. ఈ పన్నులను ఒక వ్యక్తి నుండి ఇంకొక వ్యక్తికి బదిలీ చేయడానికి వీలు లేదు.

పరోక్ష పన్ను: పరోక్ష పన్నులను ప్రభుత్వము వస్తువులపై మరియు సేవల పై విధిస్తుంది. అనగా వస్తు సేవలను అందించే వ్యక్తుల పై లేదా సంస్థలపై విధించడం జరుగుతుంది.

భారత దేశములో GST కు ముందు వున్న పన్ను విధాన లక్షణాలు:

1. వస్తువు పై పన్ను పై పన్నును విధించడం.
2. ఉత్పత్తి స్థాయి వద్ద ఎక్సైజ్ సుంకము విధించడం.
3. పన్ను విధింపులో స్పష్టత మరియు పారదర్శకత లేకపోవడం.
4. సేవలపైన కేంద్ర ప్రభుత్వము మాత్రమే పన్ను విధించే అధికారము కలిగి వుండడం.
5. పన్ను నియమాలు మరియు పన్ను రేట్లలో ఏకరూపత లేకపోవడం.
6. అమ్మకపు పన్ను విధానము పై కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాల మధ్య వివాదము.
7. ఒక కార్యకలాపాన్ని అమ్మకం చేసిన వస్తువుగా లేదా సేవగా నిర్ధారించడంలో సమస్యలు ఉత్పన్నమవడం.
8. Input Tax Credit లేకపోవడం
9. అధిక సంఖ్యలో పరోక్ష పన్నులు విధించడం.

ఇది భారత దేశము లో GST అమలుకు ముందువున్న పన్ను విధానము.

2. పరోక్ష పన్ను విధానములో ఉన్న లోపాలను వివరించుము.
(లేదా) భారత దేశములో పన్ను సంస్కరణల యొక్క ఆవశ్యకతను తెలుపుము?

A. భారత దేశము సమాఖ్య పన్ను విధానమును అమలు చేస్తున్నది. అనగా పన్నులను రెండు రకాలుగా విభజించబ ప్రత్యక్ష పన్ను మరియు పరోక్ష పన్నులను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపైన, సంస్థలపైన విధించి ప్రభుత్వమునకు అతి పెద్ద ఆదాయ వనరులుగా ఏర్పడినది. పరోక్ష పన్నులను వస్తువులపైన మరియు సేవలపైన విధిస్తారు. ఎక్సైజ్ సుంకము, కస్టమ్స్ సుంకము, సేవా పన్ను, కేంద్ర అమ్మకపు పన్ను, VAT, ఆక్ట్రాయ్ పన్ను, విలాస పన్ను, స్టాంపు డ్యూటీ, వినోద పన్ను, లాటరీలపై పన్ను, పందెము మరియు జూదముపై పన్ను మొదలగు పన్నులను పరోక్ష పన్నులుగా చెప్పవచ్చును. ఇన్ని రకాల పరోక్ష పన్నుల వలన పన్నుపై పన్ను భారము అనేది ఏర్పడినది. ప్రస్తుతము ఉన్న ఈ పరోక్ష పన్ను విధానములో ఉన్న రకరకాల లోపాల వలన భారతదేశములో పన్ను సంస్కరణల యొక్క ఆవశ్యకత ఏర్పడినది.

పరోక్ష పన్ను విధానములో ఉన్న లోపాలను క్రింది విధముగా చూడవచ్చును.

1. పన్ను పై పన్ను భారము ; పరోక్ష పన్ను విధానములో వున్న బహుళ పన్నులను విధించటం వలన పన్ను పై పన్ను భారము ఏర్పడినది. చెల్లించిన పన్ను పై మరల పన్ను చెల్లించడం వలన పన్నుదారుడుకి నష్టం కలుగుతోంది.

2. Input Tax Credit సౌకర్యము ; ఈ విధానములో పన్నుదారుడు తన ముందుగా చెల్లించిన పన్నును తిరిగి రాబట్టుకొనే సౌకర్యము లేదు.

3. పన్ను రేట్లలో ఏకరూపత లేకపోవడము ; దేశంలో వివిధ రాష్ట్రాలు వివిధ పన్ను రేటులను విధించడం వలన ఏకరూపత లేకపోయినది.

4. వివిధ రకాల పన్నులు ; పరోక్ష పన్నులను చూసినట్లయితే దీనిలో వివిధ రకాల పన్నులు వున్నాయి. వాటి సంఖ్య ఎక్కువగా వుండటము వలన పన్ను చెల్లింపు దారుడుకు అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

5. క్లిష్టతర పన్ను విధానము ; పరోక్ష పన్ను విధానము క్లిష్టతరముగా వున్నందున రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు పన్నుపై పన్నును విధిస్తున్నారు.

6. రాష్ట్ర ప్రభుత్వానికి తక్కువ ఆదాయము ; సేవలపై పన్నును కేంద్ర ప్రభుత్వము విధిస్తుంది. రాష్ట్రప్రభుత్వాలకు దానిలో వాటా లేదు. సేవల ద్వారానే ప్రభుత్వమునకు ఎక్కువ ఆదాయము అందుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వమునకు తక్కువ ఆదాయము వస్తుంది.

7. పన్ను పరిపాలన : వివిధ రకాల పరోక్ష పన్నుల వల్ల పన్ను చెల్లింపుదారుడు వేరు వేరు పన్నులను దాఖలు చేయవలెను. ప్రభుత్వము వివిధ పన్ను విభాగాలను నిర్వహణ చేయడం వలన అధిక వ్యయము మరియు పరిపాలన కష్టతరముగా ఉంటుంది.

8. తక్కువ సాంకేతికత : పరోక్ష పన్ను విధానము ఇంకా పన్ను చెల్లింపుదారుడు మనుషుల ద్వారానే returns దాఖలు చేస్తున్నారు. computer లను మరియు ఇతర సాంకేతిక పరిజ్ఞానములను తక్కువ ఉపయోగిస్తున్నారు.

9. ఖాతాల నిర్వహణ : పన్ను చెల్లింపుదారుడు కేంద్ర ప్రభుత్వమునకు మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు వేరు వేరుగా ఖాతాలను నిర్వహించవలెను.

10. వస్తు సేవల విభజన : వస్తు మరియు సేవలకు సంబంధించిన వివరములు అస్పష్టంగా ఉండడం కూడా ఒక లోపముగా చెప్పవచ్చును. ఏది వస్తువు, ఏది సేవ అనేది వివరణాత్మకంగా లేకపోవడం ఒక కారణము.

పైన పేర్కొన్న వివిధ లోపాల దృష్ట్యా పరోక్ష పన్ను విధానములో సంస్కరణల యొక్క అవశ్యకత ఏర్పడినది.

3. విలువ ఆధారిత పన్ను (Value Added Tax) లేదా VAT అనగానేమి? VAT లక్షణాలను వివరించండి.

A. విలువ ఆధారిత పన్నును VAT అని అంటారు. ఇది పరోక్ష పన్నులలో ఒకటి. ఇది అమ్మకపు పన్నుకు ఇంకొక రూపము. వస్తువు తయారీలో వివిధ దశలు ఉంటాయి. ఇలా దశలు మారుతున్నప్పుడు వస్తువు ధరలో పెరుగుదల పై పన్నును విధిస్తే అటువంటి పన్నును విలువ ఆధారిత పన్ను (VAT) అని అంటారు.

వర్తకపు వ్యవహారములో కొనుగోలు, అమ్మకాలు రెండు ముఖ్యమైన విధులు. వస్తువును అమ్మేటప్పుడు చెల్లించే పన్ను నుండి వస్తువును కొనుగోలు చేసేటప్పుడు చెల్లించిన పన్నును మినహాయించి మిగిలిన పన్నును చెల్లిస్తారు.

చెల్లించిన పన్ను = Output Tax − Input Tax

Output Tax = అమ్మేటప్పుడు చెల్లించే పన్ను

Input Tax = కొనుగోలు చేసేటప్పుడు చెల్లించే పన్ను

VAT ను ఏప్రిల్ 1, 2005 న భారతదేశములో ప్రవేశ పెట్టారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ మొదలగు రాష్ట్రాలలో తప్ప ఇతర రాష్ట్రాలలో దీనిని అమలు చేసారు. కాని 2014 జూన్ నుండి అన్ని రాష్ట్రాలలో మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో దీనిని అమలు పరచారు. VAT లో పన్ను భారం అంతిమ వినియోగదారుని పై పడుతుంది.

VAT ను ఈ క్రింది ఉదాహరణలో చూడవచ్చును.

| వస్తువు ఉత్పత్తి దశలు | ప్రారంభ విలువ | పెరిగిన విలువ | మొత్తం విలువ (ప్రారంభ విలువ + పెరిగిన విలువ) | పన్ను విధించు విలువ (మొత్తం విలువ - ప్రారంభ విలువ) |
|---|---|---|---|---|
| మొదటి దశ | 20 | 20 | 20 | 20 |
| రెండవ దశ | 20 | 20 | 40 | 20 (40-20) |
| మూడవ దశ | 40 | 40 | 80 | 40 (80-40) |

పై పట్టికలో ఒక వస్తువు 3 దశలలో ఉత్పత్తి అవుతున్నది. మొదటి దశలో వస్తువు ప్రారంభ విలువ రూ.20 దాని పై పన్ను విధిస్తారు. రెండవ దశలో వస్తువు విలువ రూ.20.లు పెరిగి రూ.40 లకు వచ్చినది. కాని పన్నును మాత్రము పెరిగిన విలువ అనగా (40-20) రూ.20 ల పైన మాత్రమే విధిస్తారు. మూడవ దశలో వస్తువు విలువ రూ.40లు పెరిగి రూ.80లు వచ్చినది. కావున పన్నును పెరిగిన విలువ అనగా (80-40) రూ.40 ల పైన మాత్రమే విధిస్తారు.

VAT యొక్క లక్షణాలు: VAT యొక్క లక్షణాలు క్రింద ఇవ్వబడినవి.

1. పరోక్ష పన్ను విధానములో సంస్కరణలు ప్రవేశపెట్టడము.

2. Input Tax Credit సౌకర్యమును పొందడము.

3. వస్తువులు మరియు సేవలకు రెండింటికి సమగ్ర పన్ను విధానమును అమలు పరచడము.

4. ద్వంద్వ పన్ను విధానమును ప్రవేశపెట్టడము.

5. భారత దేశములో ఏక మార్కెట్ ను ఏర్పాటుచేయడం

6. పన్ను పై పన్ను భారమును తగ్గించడము.

7. ఆర్థికాభివృద్ధిని పెంపొందించడము

8. ప్రభుత్వ పరిపాలన వ్యయములను తగ్గించడము.

9. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతర నిధుల ప్రవాహమును కొనసాగించుటము.

10. పన్ను విధానములో పారదర్శకత ఏర్పాటు చేయడం.

11. అంతర్జాతీయ మార్కెట్ లో దేశీయ వస్తు, సేవలకు పోటీని కల్పించడము.

12. రాష్ట్ర ప్రభుత్వాలకు సేవలపై పన్ను విధించు హక్కును కల్పించడము.

13. పన్ను చెల్లింపు దారులకు సులభమైన పన్ను చెల్లింపు విధానమును ఏర్పాటు చేయడము

14. VAT ద్వారా ప్రతి దశలో పన్ను విధించడం ద్వారా పన్ను ఎగవేతకు అవకాశం లేకపోవడము.

15. పన్ను చెల్లింపు చేసే విధముగా వ్యాపారస్తులను ప్రోత్సహించడము.

4. VAT యొక్క ప్రయోజనాలను మరియు పరిమితులు తెలపండి ?

A. విలువ ఆధారిత పన్ను యొక్క ప్రయోజనాలు క్రింది విధముగా ఉన్నాయి.

1. నిర్వహణ సులభం మరియు పారదర్శకం : ఈ పన్ను విధానము చాలా సులభముగా ఉంటుంది. పన్నును పెరిగిన విలువపైన విధిస్తారు కావున పన్ను విధానములో పారదర్శకత ఉంది.

2. స్వీయ అంచనా : VAT ద్వారా వర్తకులు చెల్లించే పన్నుకు స్వీయ అంచనా వేయుటకు వీలు పడుతుంది

3. వస్తువు ధరలలో తగ్గుదల : పన్నును పెరిగిన విలువపై లెక్కిస్తారు కావున వస్తువు యొక్క ఉత్పత్తి వ్యయము తగ్గుతుంది మరియు వస్తువు ధర కూడా తగ్గుతుంది.

4. పన్నుపై పన్ను భారం తొలగింపు : VAT విధానములో పెరిగిన విలువపై పన్నును లెక్కిస్తారు కావున పన్నుపై పన్ను భారం ఉండదు.

5. పన్ను ఎగవేతకు ఆటంకం : ఈ పన్ను విధానం వస్తువుపై పన్నును ప్రతిదశలో విధించడం వలన పన్ను తప్పనిసరిగా చెల్లించవలసి ఉంటుంది.

6. సమర్థవంతమైన ఆడిట్ : వ్యాపార సంస్థల కొనుగోలు మరియు అమ్మకాలను సంబంధించిన

ప్రతి వివరాలను నమోదు చేయుటం వలన ఆడిట్ "

విశ్లేషణ సమర్థవంతంగా జరుగుతుంది.

7. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెరుగుదల: VAT ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పన్ను రూపములో పెరుగుతుంది.

8. తక్కువ ఫారాల ఆవశ్యకత: ఈ పన్ను విధానంలో పన్ను చెల్లింపు దారుడు తక్కువ సంఖ్యలో ఫారాలను ప్రభుత్వానికి సమర్పించవలెను.

9. సమర్థవంతమైన పన్ను విధానము: VAT అమ్మకపు పన్నులలోని లోపాలను తొలగించి, సమర్థవంతమైన పన్ను విధానమును ప్రవేశపెట్టినది.

10. కనిష్ఠ రాయితీలు: ఈ పన్ను విధానములో కనీస రాయితీల సంఖ్య చాలా తక్కువగా ఉండడం వలన పన్ను విధానము చాలా బాగా ఉంటుంది.

VAT పరిమితులు: VATలోని లోపాలు లేదా పరిమితులు క్రింది విధముగా ఇవ్వబడినవి.

1. వ్యయము: VAT విధానములో వర్తకులు అన్ని ఖాతాలకు సంబంధించిన వివరాలను వివరణాత్మకముగా నమోదు చేయవలసి ఉంటుంది. దీని వలన చిన్న వర్తకులకు అధిక వ్యయము అవుతుంది.

2. నకిలీ ఇన్వాయిస్: ఈ పన్ను విధానములో Input Tax Credit ను పొందుటకు వర్తకులు నకిలీ ఇన్వాయిస్ లను ఉపయోగించడం జరుగుతుంది

3. చిన్న వర్తకులకు కొనుగోలు భారము : ఈ విధానములో సరుకును కొనుగోలు చేయునప్పుడు VAT ను ముందుగా చెల్లించవలెను. దీని కారణంగా చిన్న స్థాయి వర్తకులకు సరుకు కొనుగోలు భారం అవుతుంది.

4. ITC (Input Tax credit) : ITC ఒకే రాష్ట్రములో జరిగే వర్తకానికి మాత్రమే వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాల నుండి సరుకును కొనుగోలు చేసినప్పుడు ITC వర్తించదు.

5. పన్ను చెల్లింపులలో మోసం : ఈ విధానములో పన్ను ఎగవేతకు అవకాశం ఉంది. విలువైన వస్తువు ఉదా: మొబైల్ ఫోన్లు మైక్రో చిప్స్ మొదలగు వాటిలో వర్తకుడు మోసము చేయు అవకాశం ఉన్నది.

6. ద్రవ్యోల్బణమునకు దారి : VAT విధానం, సరఫరా, సరుకు నిల్వకాలము మరియు మధ్యవర్తుల సంఖ్య పై ఆధారపడి ఉంటుంది. ఇది ద్రవ్యోల్బణకు దారితీస్తుంది.

7. క్లిష్టమైన పన్ను విధానము : ప్రతి దశలో విలువ ఆధారిత పన్నును లెక్కించడం అంత సులభమైన విషయము కాదు. ఇది క్లిష్టతరమైన పన్ను విధానము.

5. Goods and Service Tax (GST) లేదా వస్తువు మరియు సేవల పన్నును సమీక్షించండి (లేదా) GST ను వివరించండి ? లేదా GST యొక్క లక్షణాలను తెలపండి లేదా GST యొక్క ఆవశ్యకతను వివరించండి?

A. భారత దేశములో సమగ్రవంతమైన పన్ను విధానము ఏర్పాటు చేయబడినది. ఈ పన్నుల ద్వారా వచ్చే ఆదాయముతో దేశ ఆర్థికాభివృద్ధి ప్రజల సంక్షేమ కార్యక్రమాలు మొదలగునవి జరుగుతున్నవి. కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలు ఈ పన్నులను నిర్ణయించి విధిస్తాయి. ప్రతి పన్ను కూడా చట్టము చేత ఆమోదించబడాలి. భారతదేశములో పన్ను విధానము సమాఖ్య రూపములో ఉంది. అనగా పన్నులను రెండు రకాలుగా విభజించారు. (i) ప్రత్యక్ష పన్నులు మరియు (ii) పరోక్ష పన్నులు.

ప్రత్యక్ష పన్నులను నేరుగా వ్యక్తులపైన మరియు సంస్థలపైన విధిస్తారు. ఉదా: ఆదాయ పన్ను, సంపద పన్ను, బహుమతి పన్ను మొదలగునవి.

పరోక్ష పన్నులను వస్తువులపైన మరియు సేవలపైన విధిస్తారు. వ్యక్తులు గాని సంస్థలు గాని నేరుగా ప్రభుత్వానికి పన్నులను చెల్లించరు. వస్తు-సేవల అమ్మకం ద్వారా వినియోగదారుడి నుండి వసూలు చేసి ప్రభుత్వమునకు చెల్లిస్తారు. వీటికి ఉదాహరణగా ఎక్సైజ్ సుంకం, కస్టమ్స్ సుంకం, అమ్మకపు పన్ను, వినోద పన్ను, విలాస పన్ను, ప్రవేశ పన్ను, సేవా పన్ను, ఆక్ట్రాయ్ మొదలగునవి చెప్పవచ్చును.

ఈ పరోక్ష పన్ను విధానములో ఉండే చాలా లోపాల కారణముగా July 1, 2017న భారత ప్రభుత్వము GSTను లేదా వస్తువు మరియు సేవల పన్నును ప్రవేశ పెట్టారు.

GST నిర్వచనము :

GST చట్టము 2017 వస్తువు మరియు సేవల పన్నును క్రింది విధముగా నిర్వచించినది.

వస్తువుల మరియు సేవల ఉత్పత్తి లేదా పంపిణీ ప్రక్రియలోని ప్రతి దశలో పెరిగిన విలువపైన విధించేటటువంటి పన్నును వస్తువు మరియు సేవల పన్ను లేదా GST అని అంటారు.

GST అనేది సమర్థవంతమైన విలువ ఆధారిత పన్ను. దీనిని వస్తువులు మరియు సేవలు రెండింటిపైన విధిస్తారు. దీనిని ఈ క్రింది విధముగా సమీక్షించవచ్చును.

GST సమీక్ష :

1. ఇది ఒక సమగ్ర పరోక్ష పన్ను. దీనిని వస్తువుల సరఫరా పై లేదా సేవలపై లేదా రెండింటిపై విధిస్తారు.
2. ఇది గమ్య ఆధారిత పన్ను.
3. దీనిని వినియోగ ఆధారిత పన్నుగా చెప్పవచ్చును.
4. దీనిలో Input Tax Credit సౌకర్యము కలదు.
5. ఇది పన్నుపై పన్ను భారమును తొలగిస్తుంది.
6. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వివిధ రకాల పన్నులను GST భర్తీ చేస్తుంది.
7. భారతదేశ మార్కెట్‌ను GST ఒకే మార్కెట్‌గా ఏర్పాటు చేస్తుంది.
8. దీనిలో ద్వంద్వ పన్ను విధానము ఉన్నది. అనగా

కేంద్ర ప్రభుత్వాలు కేంద్ర వస్తు సేవల పన్నును (CGST) మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర వస్తు సేవల పన్నును (SGST) విధిస్తుంది.

9. ఇది పన్ను విధానములో పారదర్శకతను మరియు స్పష్టతను అందిస్తుంది.

10. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు నిరంతరము ఆదాయమును అందిస్తుంది.

11. ప్రభుత్వ పరిపాలన వ్యయమును తగ్గిస్తుంది.

12. ఆర్థికాభివృద్ధిని సాధించుటలో GST ఎంతగానో దోహదపడుతుంది.

13. రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయమును పెంచడానికి సేవలపైన కూడా పన్నులను విధించు అధికారము రాష్ట్ర ప్రభుత్వాలకు GST ఇచ్చినది.

14. పన్ను చెల్లింపుదారునికి వ్యయమును ఆదా చేయుటయే కాకుండా సులభముగా పన్నును లెక్కించవచ్చును.

6. GST అనగా నేమి? GST లక్షణాలను మరియు ఉద్దేశ్యాలను వివరించండి (లేదా) GST ను ఏ విధముగా సమర్థిస్తారో తెలపండి.

A. GST Introduction మరియు నిర్వచనము

Q NO. 5

GST లక్షణాలు: GST లక్షణాలు క్రింది విధముగా చెప్పవచ్చును.

1. GST అనేది విలువ ఆధారిత పన్ను సూత్రముపై ఆధారపడి వున్నది.
2. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పన్నులను విధిస్తుంది.
3. పన్ను రేటు తక్కువగా వుంటుంది.
4. అనేక పన్నులు, ప్రత్యేక పన్ను, టర్నోవర్ పన్ను విధింపబడవు.
5. పన్ను పై పన్ను భారం వుండదు.
6. అంతర్రాష్ట్ర సరుకు అమ్మకాలు మరియు సేవల సరఫరా ఎగుమతులకు కొన్ని సందర్భాలలో సున్నా రేటు పన్ను విధించబడుతుంది.
7. వస్తువు యొక్క ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది.
8. దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానము అవలంబించబడుతుంది.
9. GST గమ్య ఆధారిత పన్ను. ఇది అంతిమ వినియోగదారుడు వస్తు సేవలను వినియోగించు సమయములో విధింపబడుతుంది.

GST ఉద్దేశాలు :

1. పరోక్ష పన్నులలో వున్న లోపాలను అధికమించి సమర్థవంతమైన పన్ను విధానమును అమలుచేయుట
2. Input Tax Credit సౌకర్యమును అందించుట
3. ద్వంద్వ పన్ను విధానమును రూపొందించటం

4. దేశం మొత్తం ఒకే పన్ను విధానము అమలు చేయడం
5. పన్నుపై పన్ను భారమును తొలగించడం.
6. పరోక్ష పన్ను విధానములో ఉన్న వివిధ పన్నులను తొలగించడం
7. దేశ ఆర్థిక పరిస్థితిని పటిష్టము చేయడము మరియు నల్లధనమును నిర్మూలించడం.
8. పన్ను చెల్లింపు దారులకు పన్ను రిటర్నులు సులభముగా దాఖలు చేసేటట్లు చేయడము.
9. దేశీయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో పోటీని తట్టుకునే విధముగా అవకాశం కల్పించడం.
10. పన్ను పరిపాలన వ్యవహారాల్లో క్లిష్టతను తగ్గించటం
11. రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను విధింపులో అవకాశాన్ని కల్పించడం.
12. computer లను, సాంకేతికతను ఉపయోగించి పన్ను చెల్లింపు దారుడు పన్ను రిటర్నులను దాఖలు చేయునట్లు ప్రోత్సహించటము.

7. GST ను ఉదాహరణముతో వివరించండి?

A. GST Introduction మరియు నిర్వచనము
Q NO. 5

GST ను క్రింది పట్టిక సహాయముతో సులభముగా అర్థము చేసుకొనవచ్చును.

Input Tax = కొనుగోలు పన్ను    ITC = Input Tax Credit = కొనుగోలు పన్నుపై తిరిగి పొందడం

output Tax = అమ్మకపు పన్ను

| ఉత్పత్తి / పంపిణీ దశ లేదా సప్లయర్ | కొనుగోలు ధర (1) | పెరిగిన విలువ (2) | మొత్తము పెరిగిన విలువ (1)+(2)=(3) | GST 10% (4) = (3) పైన | అమ్మకం ధర (5) = (3)+(4) | ప్రభుత్వానికి చెల్లించిన పన్ను (6) |
|---|---|---|---|---|---|---|
| A మొదటి దశ | 100 | - | 100 | 10 | 110 | 10 |
| B రెండవ దశ | 110 (100 + 10 కొనుగోలు పన్ను) | 50 | 150 (100+50) | 15 | 165 | output Tax 15<br>(-) ITC 10<br>05 |
| C మూడవ దశ | 165 (150 + 15 Input Tax) | 40 | 190 (100+50 +40) | 19 | 209 | output Tax 19<br>(-) ITC 15<br>04 |
| D నాల్గవ దశ | 209 (190+ 19 Input Tax) | 30 | 220 (100+50 +40+30) | 22 | 242 | అమ్మకపు పన్ను 22<br>(-) ITC 19<br>03 |

ప్రభుత్వమునకు చెల్లించిన మొత్తము పన్ను = రూ.22
(10+5+4+3)

వినియోగదారుడు చెల్లించిన మొత్తము పన్ను = రూ.22

పై పట్టిక నుండి ప్రభుత్వము పన్ను రూ.22 లను ఈ క్రింది విధముగా వసూలు చేసినది.

సప్లయర్ A నుండి - రూ. 10

B నుండి - రూ. 5

C నుండి - రూ. 4

D నుండి - రూ. 3

మొత్తము GST రూ.22

ప్రతి సప్లయర్ వేరా కొనుగోలు దారుడు విక్రయం దారుడు నుండి వస్తు సేవలను కొనుగోలు చేసేటప్పుడు చెల్లించే కొనుగోలు పన్నును తిరిగి పొందే సౌకర్యము కలదు. దీనిని Input Tax credit అని అంటారు. చివరగా ఈ ఉదాహరణలో వినియోగదారుడు 10% GST ను, విక్రయం ధరపై చెల్లిస్తాడు.

8. భారత దేశములో GST ప్రక్రియను అమలు చేయు విధానమును తెలపండి?

A. GST introduction మరియు నిర్వచనము

Q NO. 5

భారత దేశములో GST అమలు విధాన ప్రక్రియ క్రింది విధముగా ఉంది.

1. భారత దేశములో GST ను అమలు చేయాలనే ఆలోచన మొదటసారి 2000 సంవత్సరములో అటల్ బిహారి వాజ్‌పేయి ప్రభుత్వము నకు కలిగినది.
2. 2004 సంవత్సరములో ఆర్థిక శాఖ సలహాదారుడైన విజయ్ కేల్కర్ అధ్యక్షతన ఉన్న Task force GST విధానమును సిఫార్సు చేసినది.
3. 2006 సంవత్సరములో మొదటసారి అప్పటి ఆర్థిక మంత్రి P. చిదంబరం తన బడ్జెట్ ప్రసంగంలో GST గురించి ప్రకటన చేసారు.
4. 2009 సంవత్సరములో GST విధానమును రూపొందించే బాధ్యతను రాష్ట్ర ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉన్న సాధికారత కమిటీకి అప్పగించారు

5. 2010లో దేశవ్యాప్తంగా GST ను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను తెచ్చారు. కాని రాజకీయ కారణాల వలన ఇది జరగలేదు.

6. 2014లో GST అమలుకు రాజ్యాంగ సవరణ ఆవశ్యకతను గుర్తించి అప్పటి ఆర్థికమంత్రి శ్రీ అరుణ్ జైట్లీ 101వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

7. 2015 సంవత్సరములో లోకసభ GST బిల్లును ఆమోదించినది.

8. రాజ్యసభ 2016 సంవత్సరములో కొన్ని సవరణలతో GST బిల్లును ఆమోదించినది.

9. 2017 సంవత్సరములో లోకసభ మరియు రాజ్యసభ ఈ క్రింది బిల్లులను ప్రవేశపెట్టారు.

కేంద్ర వస్తువు మరియు సేవల పన్ను (CGST) బిల్లు, 2017

అంతర్రాష్ట్ర వస్తువు మరియు సేవల పన్ను (IGST) బిల్లు, 2017

కేంద్రపాలిత వస్తువు మరియు సేవల పన్ను (UGST) బిల్లు, 2017

రాష్ట్ర వస్తువు మరియు సేవల పన్ను (SGST) బిల్లు, 2017

వస్తువు సేవల పన్ను (రాష్ట్రాల నష్ట పరిహార) బిల్లు, 2017

10. జూలై 1, 2017 న GST మండలి GST రేటులు మరియు నియమ నిబంధనలను రూపొందించినది మరియు భారత ప్రభుత్వము GST Bill ను ప్రకటించి మరియు అమలు పరచినది.

9. GST ఏ విధముగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రయోజనాలు చేకూర్చుతుందో తెలపండి?

A 5వ ప్రశ్నలోని introduction మరియు GST నిర్వచనము.

కేంద్ర ప్రభుత్వమునకు మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు GST వలన ఈ క్రింది ప్రయోజనాలు వచ్చాయి.

ప్రయోజనాలు :

1. వివిధ పరోక్ష పన్నుల విలీనము : వివిధ రకాల కేంద్ర మరియు రాష్ట్ర పన్నులు GSTలో ఏకసంధానము చేయబడినది.

2. ద్వంద్వ GST విధానము : GST పన్ను విధానములో కేంద్ర వస్తు సేవల పన్ను (CGST) మరియు రాష్ట్ర వస్తు సేవల పన్ను (SGST) ఏ రెండు పన్నులు వేరు వేరుగా వసూలు చేయబడతాయి.

3. Input Tax Credit సౌకర్యము : కొనుగోలుదారుడు వస్తు సేవలను కొనుగోలు చేసినప్పుడు చెల్లించిన Input Tax ను తిరిగి పొందవచ్చును.

4. సాధారణ మార్కెట్ : GST దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్ ను అనగా ఏక మార్కెట్ ను ఏర్పాటు చేసి విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

5. స్థూల జాతీయ ఉత్పత్తి : GST విభాగాలను ప్రోత్సహించి, ఉద్యోగ అవకాశాలను పెంపొందించి దేశ స్థూల జాతీయ ఉత్పత్తిని పెంపొందిస్తుంది.

6. పెట్టుబడుల అభివృద్ధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలను పెంచి పెట్టుబడుల అభివృద్ధికి దోహదపడుతుంది

7. పన్ను ఎగవేత : GST పన్ను విధానము పన్ను ఎగవేతను అరికడుతుంది.

8. తక్కువ పరిపాలన ఖర్చులు : ప్రభుత్వ పరిపాలన ఖర్చులను తగ్గిస్తుంది.

పరిమితులు : GST కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అనేక ప్రయోజనాలు చేకూర్చినప్పటికి విమర్శలకు అతీతము కాదు. GST పరిమితులు క్రింది విధముగా వివరించబడినది.

1. కేంద్ర ప్రభుత్వ ఆదాయ తగ్గుదల ; GST వలన కేంద్ర ప్రభుత్వమునకు భారీగా వస్తు సేవా పన్ను మరియు ఎక్సైజ్ సుంకం తగ్గిపోయినది.

2. అంతరాష్ట్ర పన్ను : GST గమ్య ఆధారిత పన్ను. అంతరాష్ట్ర వస్తు సరఫరాలో వస్తు సేవల పన్నును వినిమయ లేదా గమ్య రాష్ట్రములో విధిస్తారు. దీని వలన వస్తు సేవల సరఫరా రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతుంది.

3. ప్రవేశ పన్ను : GST కు ముందు ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రాష్ట్రాలు ప్రవేశ పన్నును విధించేవారు కాని GST అమలు నుండి ఈ ఆదాయము పై ప్రతికూల ప్రభావము పడినది.

4. పన్ను రేట్లలో ఏకరూపత : దేశములో భిన్న భిన్న రాష్ట్రాలలో GST పన్ను రేట్లలో ఏకరూపత ఉండటంలో ఈశాన్య రాష్ట్రాలు మరియు ప్రత్యేక కేటగిరి రాష్ట్రాలు తమ ఆదాయ వనరులలో ప్రతికూలతను చూడవలసి వస్తుంది.

10. GST ను నిర్వచించి, వివిధ స్థాయిలలో GST ప్రయోజనాలను తెలపండి?

A. 5వ ప్రశ్నలోని Introduction మరియు నిర్వచనము.

GST ప్రయోజనాలు: GST వినియోగదారులకు, వర్తకులకు మరియు ప్రభుత్వమునకు అనేక రకాల ప్రయోజనాలను ఇస్తున్నది.

I వినియోగదారుల ప్రయోజనాలు:

1. ఇది ఒక పారదర్శకమైన పన్ను విధానము.
2. అవినీతి రహిత పన్ను విధానమును GST అందిస్తుంది
3. వస్తు సేవల ధరలను తగ్గిస్తుంది.
4. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తుంది.
5. ఇది ఒక సరళమైన పన్ను విధానము.
6. దేశ వ్యాప్తంగా ఒకేరకమైన ధరలు ఉండేటట్లు చేస్తుంది.

II వర్తకుల ప్రయోజనాలు;

1. వస్తు సేవల ఉత్పత్తిలో పెట్టుబడులను అధికం చేస్తుంది.
2. పన్నుపై పన్ను భారంను తొలగిస్తుంది.
3. సులభమైన మరియు సరళమైన పన్ను విధానమును అందిస్తుంది.
4. ఇది ఒక సరళీకృత మరియు ఆధునిక పన్ను విధానము.
5. వివిధ పరోక్ష పన్నులను అనుసంధానము చేసుకొని పన్నుల సంఖ్యను తగ్గించినది.
6. వ్యాపారములో దాగి ఉన్న పన్నులను తొలగిస్తుంది.

7. సంస్థ నిర్వహణ వ్యయమును తగ్గిస్తుంది.

8. చిన్న వర్తకులు కూడా సులభముగా వ్యాపారమును ప్రారంభించేటట్లు చేస్తుంది.

III ప్రభుత్వము లేదా మేక్ ఇన్ ఇండియా :

1. దేశ వ్యాప్తంగా ఏకీకృత లేదా ఏక మార్కెట్ ను ఏర్పాటు చేస్తుంది.
2. ఎగుమతులను పెంపొందించి పేదరికాన్ని తగ్గించి, దేశ స్థూల జాతీయ ఉత్పత్తిని పెంచుతుంది.
3. వెనకబడిన రాష్ట్రాల ఆదాయాన్ని పెంచుతుంది.
4. పన్ను ఎగవేతను నిర్మూలిస్తుంది.
5. ప్రభుత్వ పరిపాలన ఖర్చులను తగ్గిస్తుంది.
6. ద్రవ్యోల్బణమును నియంత్రిస్తుంది.
7. దేశంలో పెట్టుబడులను పెంపొందించి ఉపాధి అవకాశాలను పెంచి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

లోపాలు లేదా పరిమితులు : GST వినియోగదారులకి, వర్తకులకు మరియు ప్రభుత్వానికి చాలా రకాల ప్రయోజనాలు చేకూర్చినప్పటికీ ఈ క్రింది పరిమితులు లేదా లోపాలు కనబడుతున్నాయి.

1. ఇది సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడిన పన్ను.
2. వ్యాపార సంస్థ నిర్వహణ వ్యయమును పెంచుతు
3. చిన్న వ్యాపార సంస్థలపై అధిక భారం పడుతుంది.
4. GSTలో CGST మరియు SGST ఉండటం వలన రెండు ప్రభుత్వాలు వ్యాపార సంస్థను నియంత్రణ చేస్తాయి.

5. ఇది ఒక క్రొత్త సీసాలో పాత మద్యం అని చెప్పవచ్చు. పాత పన్నులను క్రొత్తగా CGST, SGST, IGST అని పేర్లు పెట్టారు.

6. సేవా రంగంలో ముఖ్యంగా బ్యాంకింగ్, టెలికాం, విమానయాన రంగంలో సేవా రుసుములు భారీగా పెరిగాయి.

7. వర్తకుడు పన్ను రిటర్నులను Online లో దాఖలు చేయాలి. కాని చాలా మందికి రిటర్నులను file చేయడము రాదు.

8. GSTలో అనేక రకాల పన్ను రేట్లు అనగా 5%, 12%, 18% మరియు 28% మొదలగునవి కలవు.

10. GST లోని వివిధ అంశాలను వివరించండి ? (లేదా) క్రింది అంశాలను వివరించండి (i) సరఫరా (ii) సరఫరా సమయం (iii) పన్ను వేయదగ్గ సరఫరా, (iv) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ITC) మరియు (v) సరఫరా ప్రదేశము.

A. GST వస్తువులు మరియు సేవలపై విధించే గమ్య ఆధారిత పన్ను. ఇది విలువ జోడింపు పై అనగా పెరిగిన విలువ పై విధించే టువంటి పన్ను. అలాగే అంతిమ వినియోగదారుల పైన మాత్రమే పన్ను భారం పడుతుంది. GST లో సరఫరా, సరఫరా సమయం, పన్ను పరిధి లోకి వచ్చే సరఫరా మరియు Input Tax Credit మొదలగు వాటి పై స్పష్టత అవగాహన అత్యంత అవసరము. వాటి గురించి వివరణ క్రింది విధముగా ఇవ్వబడినది.

1. సరఫరా : సరఫరా అనే మాటకు విస్తృతమైన
అర్థం ఉంది. వ్యాపార కొనసాగింపు లేదా విస్తరణ
భాగముగా జరిపే అమ్మకాలు, బదలీ, వస్తుమార్పి
ఇచ్చిపుచ్చుకోవడం, లైసెన్సు, అద్దె లీజు లేదా
డిస్పోజల్ వంటి అనేక రకాల సరుకులు మరియు
సేవలు సరఫరా లో భాగముగా ఉంటాయి. సేవల
దిగుమతి కూడా దీని పరిధిలోకి వస్తుంది. ఎలాం
చెల్లింపు లేకుండా జరిపే కొన్ని రకాల లావాదేవీలు
కూడా ఈ పరిధి లోకి వస్తాయి.

2. సరఫరా సమయము : సరఫరా సమయము అనే
పన్ను విధింపు బాధ్యత ఎప్పుడు ఏర్పాటు చేసుకున్న
తెలుపుతుంది. అనగా వస్తు సేవల సరఫరా ఎప్పుడు
జరిగినట్లు భావించాలో అది సూచిస్తుంది. జీఎ
చట్టము Section 12 సరుకుల సరఫరా సమ
యమును సూచిస్తుంది. సరుకుల సరఫరాలో క్రి
దిగువ తెలిపిన వాటిలో ఏది ముందు తేది
జరిగితే దానిని సరఫరా సమయముగా తీసు
కొనవలెను.

1) ఇన్వాయిస్ జారీ సమయం
2) బిల్లు మొత్తము తీసుకొనే సమయము
3) సరఫరా నమోదు.

ఉదాహరణ : రూ. 10,000 వస్తు సరఫరాక
సంబంధించిన వ్యవహారములో ముందు వే
వేరు సమయాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. ఇన్వాయిస్ తేది 15.05.2018
2. బిల్లు మొత్తము చెల్లించిన తేది 10.07.2018
3. సప్లయర్ వ్యవహారమును నమోదు చేసుకొన్న తేది 12.07.2018.

పైన తెలిపిన 3 సందర్భాలలో 15.05.2018 ని సరఫరా సమయముగా తీసుకొనవలెను.

3. పన్ను వేయదగ్గ సరఫరా : వ్యాపార నిర్వాహకులు సరుకును లేదా సేవలను కొంత ధరకు బాహ్యంగా సరఫరా చేసిన సందర్భములో GST క్రింద పన్నును చెల్లించాల్సి ఉంటుంది. GST చట్టము Section 15 పన్ను వేయదగ్గ సరఫరాను సూచిస్తుంది. దానిక్రింద పన్ను వేయదగ్గ సరుకులు, సేవల పన్ను విధింపు పరిధిలోకి వచ్చే సరుకులు మరియు సేవల సరఫరా "పన్ను వేయదగ్గ సరఫరా" క్రిందకు వస్తుంది. ఈ క్రింది వస్తుసేవలు GST పరిధి క్రిందికి రావు.

1. పన్ను శాతం లేని సరఫరా
2. మినహాయించబడిన సరఫరా
3. ఇతర దేశాలకు సరఫరా
4. పెట్రోలు, ఆల్కహాల్, పొగాకు సరఫరా

4. Input Tax credit (ITC) : ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అనేది GST లో లభ్యమయ్యే ఒక సౌకర్యము. కొనుగోలుదారుడు సరుకును కొనుగోలు చేసినప్పుడు అమ్మకందారుడుకు కొనుగోలు పన్ను చెల్లిస్తాడు. దానినే Input Tax లేదా కొనుగోలు పన్ను అని అంటారు.

ఈ కొనుగోలు పన్నును కొనుగోలుదారుడు వస్తు కొరకు తాను వినియోగదారుడుకు అమ్మిన వస్తు, ఆ అమ్మకం పన్ను తాను output Tax నుండి తగ్గింపు తీసుకొంటాడు. దీనినే Input Tax Credit అని అంటారు. ITC ను పొందవలెనంటే వర్తకుడు GST క్రింద నమోదు చేసుకొని క్రింది షరతులను సంతృప్తి పరచవలెను.

1. ఇన్వాయిస్‌ను కలిగి ఉండడం
2. వస్తు సేవలను సరఫరా చేసి ఉండడం
3. పన్నును ప్రభుత్వానికి చెల్లించి ఉండడం మరి
4. పన్ను రిటర్న్‌లను దాఖలు చేసి ఉండడం

క్లుప్తంగా చెప్పాలంటే ITC అనగా output Tax లో నుండి Input Tax ను తీసివేసి మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించడము.

5. సరఫరా ప్రదేశము: సరఫరా అయ్యే వస్తువులకు వినియోగ ప్రదేశములో పన్ను విధింపను అమలుచేయుటమే GST యొక్క ముఖ్య ఉద్దేశము. పన్ను విధించడానికి లావాదేవీలు ఒకే రాష్ట్రంలోనిదా లేదా అంతరాష్ట్ర పరిధికి చెందినదా అన్న దాన్ని సరఫరా ప్రదేశము నిర్ణయిస్తుంది. రాష్ట్రంలో లావాదేవీలు జరిగితే ఉమ్మడిగా SGST ను, CGST ను విధియ్ లేక అంతరాష్ట్ర సరఫరాగా IGST క్రిందకు వస్తాయా అనేది సరఫరా ప్రదేశము నిర్ణయిస్తుంది.

12. GST మండలి గురించి వివరించండి?

A. భారత రాజ్యాంగంలో ప్రకరణ (Article) 279A లో GST మండలి ఏర్పాటును పొందుపరచారు. ఈ మండలి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు GST కు సంబంధించిన సూచనలను చేయనున్నది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ మండలి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కేంద్ర రెవెన్యూ సహాయ మంత్రి, రాష్ట్రాల ఆర్థిక పన్నుల శాఖ మంత్రులు GST మండలి సభ్యులుగా ఉంటారు.

GST మండలి అధికారాలు: GST మండలి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు క్రింది సూచనలను మరియు సలహాలను ఇస్తుంది.

1. GST పరిధిలో విలీనమయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు విధించే పన్నులు.
2. GST పరిధిలోకి వచ్చే లేక పరిధిలోకి రాని వస్తువులు మరియు సేవలు.
3. GST చట్టాలు, సూత్రాలు మరియు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల మధ్య IGST పంపిణీ.
4. GST నుండి మినహాయింపు ఇవ్వాల్సిన టర్నోవర్ పరిధి.
5. ప్రకృతి విపత్తులు లేదా ఉత్పాతాలు సందర్భంగా GST రేట్లలో మార్పులు చేయడము.
6. ఈశాన్య రాష్ట్రాలు, జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు.
7. GST పరిధిలో వున్న ఇతర అంశాలు GST మండలి నిర్ణయం మేరకు సూచనలు.

13. GSTN (Goods and Service Tax Network) వేదిక సాంకేతిక పరిజ్ఞాన వలయాన్ని గురించి వ్రాయండి?

A. GST యొక్క విజయవంతమైన సాంకేతిక పరిజ్ఞానంపై ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. GST విధానాలను అమలు పరచటం మరియు Input Tax Credit లను సమర్థవంతంగా పరచుకుండా ప్రతిపాదిక Information Technology (సాంకేతిక పరిజ్ఞానము) Network వెంటనే ఉపయోగంగా పడుతుంది. దీని కొరకు 2010 సంవత్సరములో శ్రీ నందన్ నీలేకని అధ్వర్యంలో ప్రత్యేక ప్రాజెక్టు కొరకు సాంకేతిక పరిజ్ఞాన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ తన రిపోర్టును 2011లో చేశారు. దీని సూచనల మేరకు ప్రభుత్వ సమర్పించారు. Goods and Service Tax network 2012లో (GSTN) అనగా వస్తు సేవల పన్ను వలయాన్ని ఒక ప్రత్యేక అవసరాలను పూర్తి చేయడానికి ఏర్పాటు చేసినది. తరువాత 2013 సంవత్సరములో, కంపెనీ చట్టం 2013 Section 25 క్రింద GSTN ను ఒక కంపెనీగా (లాభ రహిత కంపెనీగా) ఏర్పాటు చేశారు.

GSTలో సాంకేతిక పరిజ్ఞాన వలయము ను బాగా ఉపయోగించుకొనేటట్లు బలపడము మరియు Input Tax Credit సమర్థవంతంగా పరచుకుంటాం బలపడము GSTN యొక్క ముఖ్య ఉద్దేశము.

GSTN యొక్క విధులు: GSTN యొక్క విధులు క్రింది విధముగా ఉన్నాయి.

1. GST నమోదులలో సహాయపడటం.
2. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు GST రిటర్నులను పంపడం.
3. IGST ను లెక్కించటం మరియు పరిష్కరించటం.
4. పన్ను చెల్లింపు దారుల వివరాలను అందించటం.
5. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను చెల్లింపు దారుల రిటర్నుల సమాచారం ఆధారంగా MIS (నిర్వహణ సాంకేతిక విధానము) రిపోర్టులను అందించటము.
6. పన్ను చెల్లింపు వివరాలను, బ్యాంకు net work తో జత పరచటంలో GSTN సహాయ పడుతుంది.

14. GST సేవలను అందించే సంస్థ ను గురించి తెలపండి లేదా GSP (GST Suvidha providers) గురించి వ్రాయండి?

A. GSP అనగా GST సేవలను అందించు సంస్థలు. పన్ను చెల్లించ వలసిన వ్యక్తులకు అవసరమైన అన్ని సదుపాయములను అందించి GST చెల్లింపునకు సులభతరం చేయు సంస్థలను GST సేవలను అందించే సంస్థలు అని అంటారు. భారత దేశములో GST సేవలను అందించు దాదాపు 34 కంపెనీలు

అనుమతి ఇవ్వబడినది. ఈ సువిధా కంపెనీలు చే
సరళమైన, సులభమైన విధానాలను GST networkకు
అందిస్తుంది. ఇది పన్ను చెల్లింపు దారులకు మరియు
GST కి మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. ఈ సేవాసంస్థ
1000 + చిన్న చిన్న అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌లను రూపొందించి
GSTN ద్వారా పన్ను చెల్లింపుదారులకు సేవలను
అందిస్తున్నది. ఈ సంస్థలు 24×7 అనగా వారము
ఏడు రోజులు 24 గంటల పాటు సేవలను అందిస్తూ
ఒక ప్రత్యేకమైన స్థానమును కలిగి వున్నాయి. ఈ
సంస్థలకు ఉదాహరణలుగా Ramco Systems
Ltd, Reliance Corporate IT park Ltd,
TCS Ltd etc.

15. GST అమలుకు అనుసరించిన రాజ్యాంగ సవరణములు వివరించుము? లేదా GST యొక్క రాజ్యాంగ సవరణములు గురించి వ్రాయుము.

A) GST రాజ్యాంగ (101వ) సవరణ చట్టము, 2016

GST అమలుకు సంబంధించిన అవసరమయిన నిబంధనలను కలిగివున్నది. రాజ్యాంగ సవరణ ముఖ్య ఉద్దేశ్యము GST ను ప్రవేశపెట్టుట, తద్వారా అనేక పరోక్ష పన్నులను ఉపసంహరించుకోవడం, పన్నుపై పన్ను భారంను నిరోధించి ఒక ఏకీకృత సాధారణ జాతీయ మార్కెట్ ను వస్తు సేవల కొరకు ఏర్పాటు చేసుకోవడం.

ఈ క్రింది రాజ్యాంగ సవరణలు పార్లమెంటుకు మరియు రాష్ట్ర శాసన సభలకు వస్తు-సేవల పన్నుకు సంబంధించిన అధికారాలను ఇచ్చినవి.

1. రాజ్యాంగ సవరణకు అనుషంగిక అధికారం: భారత్ రాజ్యాంగంలోని Article (ప్రకరణ) 246A ను, 2016 లో పొందుపరచి, పార్లమెంటుకు, రాష్ట్ర ప్రభుత్వాలకు GST కు సంబంధించి పూర్తి అనుషంగిక అధికారాలు ఇవ్వబడినది.
2. IGST కి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాల సవరణ: Article 246(2) ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తు మరియు సేవలకు సంబంధించి విధించే పన్నులపై పూర్తి అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది.
3. కేంద్ర ప్రభుత్వానికి మిగిలిన అధికారాలకు సవరణ: ఆర్టికల్ 248 ప్రకారం పార్లమెంటుకు రాష్ట్రాల GST విధింపు కు సంబంధించిన మిగిలిన అధికారాలు కలవు.

4. అత్యవసర అధికారాల సవరణ : ఆర్టికల్ 250 ప్రకారం పార్లమెంటుకు భారతదేశాన్ని మొత్తంగా లేదా కొంత భాగానికి GST కి సంబంధించిన చట్టాలు మరియు నిర్ణయాలకు అత్యవసర అధికారాలను కలిగి ఉంటుంది.

5. కేంద్రాల పన్ను విధింపు మరియు రాష్ట్రాల వసూళ్ళు: ఆర్టికల్ 268 ప్రకారం కేంద్రప్రభుత్వము Stamp duty ని విధిస్తుంది కాని రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని వసూలు చేస్తాయి.

6. IGST కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీ: ఆర్టికల్ 269 A (1) ప్రకారం, GST మండలి ప్రతిపాదన మేరకు పార్లమెంటు కు IGST వసూలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంపిణీకు సంబంధించిన అధికారాలు కలవు.

7. కేంద్ర ప్రభుత్వ పన్నుల విధింపు మరియు వసూలు, పంపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు : ఆర్టికల్ 270 ప్రకారం కేం ప్రభుత్వము అన్ని tax లను మరియు duties లను కొ ప్రత్యేక పన్నులు తప్ప విధిస్తుంది మరియు వసూలు చేసి వాటిని తిరిగి కేంద్ర మరియు రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది.

8. కేంద్ర ప్రభుత్వ పన్నులపై సర్‌చార్జీ : ఆర్టికల్ 271 ప్రకారం కేంద్ర ప్రభుత్వము ఏ పన్నుపైనైనా సర్‌చార్జీని వసూలు చేసే ప్రత్యేక హక్కును కలిగి వుంది. కాని GST పైన ఎలాంటి సర్‌చార్జీ విధించకూడదు.

9. ఆర్టికల్ 279A జోడింపు: ఆర్టికల్ 279A ను GST మండలి ఏర్పాటు కు భారత రాజ్యాంగంలో జోడించారు.

10. పన్ను విధింపు పై నియంత్రణ: ఆర్టికల్ 286 రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాష్ట్ర GST ని విధించకుండా పరిమితం చేస్తాయి.

11. ఆర్టికల్ 366 సవరణం GST నిర్వచనం: ఆర్టికల్ 366 ప్రకారం వస్తు సేవల పన్ను అనగా "మానవ వినియోగిత మద్యం మినహా వస్తుసేవల సరఫరాపై విధించబడే పన్ను".

# GST సూత్రాలు, నియమాలు

1) GST సూత్రాలను వివరించండి?

A) వస్తు సేవల పన్ను ను భారతదేశములో అమలు చేయడంతో అనేక రకాల పరోక్షపన్నులు GSTలో విలీనమై ఒక ఏకీకృత పన్నుగా ఏర్పడినది. GSTలో విలీనం చేసేందుకు గల అవకాశాల నిమిత్తం వివిధ కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల పన్నులను పరిశీలించడం జరిగినది. ఈ దిగువ సూత్రాలను దృష్టిలో ఉంచుకొని వాటిని గుర్తించారు.

GST సూత్రాలు:

1. GSTలో విలీనం చేసే పన్నులు వస్తు, సేవలపై విధించేటువంటి పరోక్ష పన్నులై ఉండాలి.
2. విలీనం చేసే పన్నులు మొత్తం సరఫరా గొలుసుకు సంబంధించినదిగా ఉండాలి.
3. ఈ పన్నుల విలీనం వలన రాష్ట్రం లోపల, రాష్ట్రాల మధ్య పన్ను వసూల ప్రవాహం సాఫీగా జరగాలి.
4. అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రాలకు ఆదాయ పంపిణీ సరైన రీతిలో ఉండాలి.
5. పన్ను విధింపు గమ్య ఆధారిత పన్నుగా ఉండాలి.
6. పన్ను విధింపులో ఎటువంటి వివక్షత ఉండకూడదు
7. పన్ను విధానములో కనిష్ట మినహాయింపులు ఉండాలి.
8. కొనుగోలు పన్ను ను తిరిగి పొందే (Input Tax

credit) సౌకర్యము ఉండాలి.

9. సరఫరాదారులు పన్నును వినియోగదారుల నుండి వసూలు చేసి ప్రభుత్వమునకు చెల్లించాలి.

10. వ్యాపార లావాదేవీల ద్వారా జరిగే వస్తువుల పైన పన్నును విధించాలి కాని వ్యక్తిగత లావాదేవీల పైన కా

2) Australian (ఆస్ట్రేలియా) GST విధానము (Model) గురించి వ్రాయుము.

A) వస్తు సేవల పన్ను యొక్క సఫలీకృతము GST విధానముపై మరియు దాని అమలుపై ఆధారపడి ఉంది. ఆస్ట్రేలియా కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాలు GST ను అమలు చేసుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధిని, ధరల స్థిరత్వాన్ని సాధించగలిగారు.

ఆస్ట్రేలియా GST నమూనా వేదం model : జూలై 1, 2000 సంవత్సరములో హోవర్డ్ ప్రభుత్వము ఆస్ట్రేలియా GST ను అమలు పరిచింది. ఆస్ట్రేలియా GST model లో VAT (విలువ ఆధారిత పన్ను) విధానం ద్వారా వస్తువు మరియు సేవల పై పన్ను విధిస్తారు.

లక్షణాలు : ఆస్ట్రేలియా GST model లక్షణాలు ఈ క్రింద వివరించబడినవి.

1. GST ను వస్తు సేవల సరఫరా పై విధిస్తారు. కాని మాంసం, కూరగాయలు, పండ్లు మరియు అనేక ఆహార పదార్థాలు GST వెలుపల ఉంచబడ్డాయి.

2. ఆస్ట్రేలియాలో దిగుమతి చేయబడు వస్తు, సేవలపై GST విధించబడుతుంది.
3. ఎగుమతులపై GST విధించబడదు.
4. GST రేటు 10%.
5. ఆస్ట్రేలియా ప్రభుత్వము తరుపున Tax office వారు పన్ను విధానమును చూస్తుంది.
6. ఆస్ట్రేలియా ప్రభుత్వము పన్ను ఆదాయమును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేస్తుంది.
7. ఏ వ్యక్తి ఆదాయం A$ 75,000 మించుతుందో ఆ వ్యక్తి తప్పని సరిగా GST క్రింద రిజిష్టరు చేసుకోవాలి.
8. ఒక వేళ నమోదు చేసుకోకపోతే అతని ఆదాయంలో 1/11 వంతు ప్రభుత్వము తీసుకుంటుంది.
9. ఈ విధానంలో Input Tax Credit సౌకర్యం ఉంది.
10. వ్యాపారస్థులు కనీసం 5 సంవత్సరాల ఖాతాను పద్ధతి ప్రకారం తయారు చేయవలసి ఉంటుంది.

ఆస్ట్రేలియా ఆర్థిక వ్యవస్థపై GST ప్రభావము:

ఆస్ట్రేలియా GST ను అమలు చేసుకోవడం ద్వారా నిర్దిష్టమైన ఫలితాలను రాబట్టుకోగలిగినది. అవి

1. స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల
2. ఆర్థిక సంతులనంను సాధించగలడం

3. కరెంటు ఖాతాలో లోటుల నిల్వ
4. పన్ను స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల
5. ఎక్కువ పన్ను ఆదాయము

3) కెనడియన్ GST model ను వివరించండి.

A) కెనడాలో 1991 సంవత్సరములో అప్పటి ప్రధాన మంత్రి బ్రెయిన్ మల్ రోని Manufacturers Sales Tax (MST) ను రద్దు చేసి GST ను ప్రవేశపెట్టారు. కెనడియన్ GST model ద్వంద్వ GST విధానము. అనేక రకాల వ్యతిరేకతలు వున్నప్పటికీ కెనడా ప్రభుత్వం GST ను అమలు పరుచుకొని విజయవంతమైన ఫలితాలు సాధించగలిగినది.

కెనడియన్ GST model లక్షణాలు:

1. ఇది ద్వంద్వ GST పన్ను విధానము.
2. Zero rated వస్తువులు మరియు సేవలపై తప్ప మిగిలిన అన్ని వస్తువుల పై GST విధించబడుతుంది
3. ఈ విధానంలో రెండు రేట్లు కలవు. GST మరియు HST (Harmonised Sales Tax)
4. GST రేటు 5%, మరియు HST రేటు 15%
5. Input Tax Credit విధానము అమలులో ఉంది
6. దిగుమతుల పై GST విధించబడుతుంది.
7. నిత్యావసర వస్తువులు, ఇంటి అద్దె, వైద్య

సేవలు మరియు ఆర్థిక సేవలకు GST వర్తించదు.

8. ఎవరి ఆదాయము ఐతే C$ 30,000 లకు మించి ఉంటే అతను GST పరిధిలోకి వస్తాడు.

కెనడియన్ ఆర్థిక వ్యవస్థపై GST ప్రభావము: కెనడా ఆర్థిక వ్యవస్థపై GST యొక్క ముఖ్యాల ప్రభావము క్రింది విధముగా వున్నది.

1. ఆర్థికాభివృద్ధి అన్ని రంగాలలో సాధించడం
2. ప్రభుత్వానికి ఆర్థిక వనరులు
3. పన్ను ఆదాయం పెరుగుదల మరియు
4. ధరలలో స్థిరత్వం సాధించడం.

4) సింగపూర్ GST మోడల్ గూర్చి వ్రాయండి.

A) సింగపూర్ GST ను ఏప్రిల్ 1, 1994 న మొదలు పెట్టినది. మొదట GST రేటును 3% నిర్ణయించినారు. దానిని 2003లో 4% నకు మరియు 2004లో 5% నకు పెంచినారు. 2007 నుండి ఇప్పటి వరకు ప్రస్తుతము GST రేటు 7% గా అమలులో వుంది.

లక్షణాలు: సింగపూర్ GST మోడల్ లక్షణాలు క్రింది విధముగా వున్నాయి.

1. GST ను వస్తువులు మరియు సేవలపై విధిస్తారు.
2. దిగుమతులపై GST విధించబడుతుంది.
3. ఎగుమతులపై అంతర్జాతీయ సేవలపై Zero rated వస్తుసేవల పై GST విధించబడదు.

4. Input Tax Credit సౌకర్యం వర్తించాలి అందుబాటులో ఉంది.

5. సింగిల్ ఫ్లోర్ లో నిర్మాణ ఖర్చుల వస్తువుల అమ్మకము, లోన్లు, ఆర్థిక సేవలు GST పరిధిలోకి రావు.

5) విజయ్ కేల్కర్ మరియు వాట్ GST model గురించి వ్రాయుము.

A) 2004 సంవత్సరములో విజయ్ కేల్కర్, అప్పటి ఆర్థిక శాఖకు ఆర్థిక సలహాదారుడు, దేశ ఆర్థిక ప్రణాళికల ప్రభుత్వము చే ఏర్పాటు చేయబడిన టాస్క్ ఫోర్స్ ప్రత్యేకంగా తన నివేదికలో వస్తు సేవల పన్ను (GST) అమలును సిఫార్సు చేసింది. కేల్కర్ మరియు వాట్ GST model అనేది ఏకీకృత వస్తు సేవల పన్ను విధానం తెలియచేస్తుంది. ఇది కేంద్ర ఎక్సైజ్ సేవా పన్ను మరియు రాష్ట్ర విలువ ఆధారిత పన్నుల కలయికగా ఏర్పాటు చేశారు. ఈ విధానములో GST ను 4 దశలలో అమలుపరచాలని సూచించారు.

| మొదటి దశ | రెండవ దశ | మూడవ దశ | నాల్గవ ద |
| --- | --- | --- | --- |
| సాంకేతిక పరిజ్ఞాన విధాన ఏర్పాటు → | కేంద్ర వస్తు సేవల పన్ను నిర్మాణం → | రాజకీయ సమాకారం → | రాష్ట్రాల చట్టాలు |

విజయ్ కేల్కర్ మరియు అజయ్ షా GST మోడల్ లక్షణాలు:

1. కేంద్ర ఎక్సైజ్ సుంకం మరియు సేవా పన్నుల సమ్మిళితంపై ఈ పన్ను విధానము సూచించినది.
2. కేంద్రం, రాష్ట్రం విధించే విధంగా రెండు పన్ను రేటులు ఉండవలెను.
3. ఇది కెనడాలోని HST మోడల్ ను పోలి ఉంటుంది.
4. ఇది 3 పన్ను రేటులను సూచించినది.
   కేంద్ర ప్రభుత్వం విధించే పన్ను రేటులు: 6%, 12% మరియు 20%
   రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్ను రేటులు: 4%, 8% మరియు 14%.
5. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు GST ను విధిస్తాయి.
6. ఈ విధానములో కేంద్రం భారీ పరిశ్రమల నుండి, రాష్ట్రాలు చిన్న పరిశ్రమల నుండి పన్ను వసూలు చేయాలని చెప్పారు.
7. కాని ఈ పన్ను విధానము దేశములోని రాజ్యాంగములో సవరణలను పరిగణలోనికి తీసుకోలేదు.
8. దిగుమతుల పై కేంద్ర వస్తు-సేవల పన్ను (CGST) మరియు రాష్ట్ర వస్తు సేవల పన్ను (SGST) ను విధించాలని సూచించారు.

(6) బాగ్చి పోద్దార్ GST model గురించి వివరించండి.

A) బాగ్చి పోద్దార్ Model కేల్కర్ తో GST model ను పోలి ఉంటుంది. కేంద్ర ఎక్సైజ్ సేవ పన్ను మరియు వినియ ఆధారిత పన్ను ను సమ్మిళితము చేయుటకు

మరియు ఒకే పన్ను విధింపుట్కు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా కాకుండా ఏకీకృత విధానమును అమలుచేయాలని ప్రతిపాదించారు. ఈ పన్ను విధానము క్యూబిక్ మోడల్‌ను పోలి ఉంటుంది. క్యూబిక్ మోడల్ క్యూబిక్ రాష్ట్రం పన్నును వసూలు చేస్తుంది. బాగ్చి పొద్దార్ GST పన్ను మోడల్ రాజ్యాంగ సవరణముల ఆవశ్యకతను సూచించినది. కాని ప్రస్తుతము ఉన్న కేంద్ర రాష్ట్రాలమధ్య ఉన్న పన్ను విభజనను ఈ మోడల్ వ్యతిరేకించినది.

బాగ్చి పొద్దార్ GST మోడల్ లక్షణాలు:

1. ఇది కేంద్ర ఎక్సైజ్ పన్ను, సేవాపన్ను మరియు రాష్ట్ర VAT యొక్క కలయికను సూచించినది.
2. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు పన్నును విధిస్తారు.
3. ఒకే ఒక పన్నుగా 6% ను స్థిరీకరించారు.
4. ఒక వేళ ప్రభుత్వము ఒకటి కంటె ఎక్కువ పన్ను రేట్లు నిర్ణయించాలను కుంటే స్థిర రేటు మరియు తక్కువ రేటుగా ఉండాలి.
5. ఈ పన్ను విధానము GST అమలుకు రాజ్యాంగ సవరణల ఆవశ్యకతను సూచించి.
6. జాతీయ సమైక్యత యొక్క అవసరము ముఖ్యమైన GST ను అమలు పరచడములో గౌణముగా పరిగణించినది.


బాగ్చీ విద్వార్ GST model లో లోపాలు: GST అమలులో వివిధ సూచనలను బాగ్చీ విద్వార్ GST model సూచించినప్పటికి అనేక రకాల విమర్శలు లేదా లోపాలను వ్యక్తం పరచారు.

1. ఈ విధానము వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నురూపములలో వచ్చే ఆదాయములలో మార్పు లేదు.
2. సేవ పన్నును GST లో కలపడం వలన అనేక రకాల సమస్యలు వస్తాయి.
3. ఈ నమూనా రాజ్యాంగ సవరణ ఆవశ్యకతను గుర్తించినది. కాని ఇది చాలా కష్టము మరియు రాజకీయ అంగీకారం కూడా అవసరం ఉంది.
4. వివిధ రాష్ట్రాలలో వివిధ సేవ పన్ను రేట్లు ఉన్నాయి. వాటిని ఏకీకృతం చేయుటం చాలా కష్టం.

7) భారత దేశములో సమగ్ర GST విధానాన్ని వివరించండి (లేదా) భారతదేశములో GST పద్ధతి మరియు లక్షణాలను తెలపండి.

A) భారత దేశములో GST అనేది ఒక సమగ్ర పరోక్ష పన్ను. దీనిని వస్తువుల పైన మరియు సేవల పైన విధిస్తారు. ఇది వస్తుసేవల ఉత్పత్తి, అమ్మకము మరియు వినియోగము పైన విధింపబడుతుంది. భారతదేశములో వివిధ రకాల పరోక్ష పన్నులైన కేంద్ర ఎక్సైజ్ సుంకం, సేవా పన్ను, రాష్ట్ర విలువ ఆధారిత పన్ను, కొనుగోలు పన్ను, విలాస పన్ను, ప్రవేశ పన్ను మొదలగు పన్నులను GST లో విలీనము చేసారు.

భారత దేశములో GST సమగ్ర నిర్మాణమును ఈ క్రింది పటము ద్వారా చూడవచ్చును.




భారత దేశములో GST సమగ్ర నిర్మాణమును క్రింది విధముగా చూడవచ్చును (లేదా) GST పరిధి :

1. వినియోగ ఆధారిత పన్ను : ఏ రాష్ట్రములో అంతిమముగా వస్తు సేవలు వినియోగింప పడతాయో ఆ రాష్ట్రములో పన్ను విధించబడుతుంది. అందువల్ల ఇది వినియోగ లేదా వినిమయ ఆధారిత పన్ను
2. ఉభయ ద్వంద్వ పన్ను : భారతదేశములో GST అనేది ఉభయ ద్వంద్వ GST. ఈ విధానములో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు పన్నులను వస్తు సేవల పైన విధిస్తాయి.

3. GST పన్ను విధానము : GST పన్ను విధానములో కింది పన్నులను వస్తు-సేవలపై విధిస్తారు.

CGST – కేంద్ర వస్తు-సేవల పన్ను

SGST – రాష్ట్ర వస్తు-సేవల పన్ను

IGST – ఏకీకృత వస్తు-సేవల పన్ను

UTGST – కేంద్రపాలిత వస్తు-సేవల పన్ను

4. GSTలో పరోక్ష పన్నుల విలీనము : అనేక కేంద్ర మరియు రాష్ట్ర పరోక్ష పన్నులైన కేంద్ర ఎక్సైజ్ సుంకం, సేవా పన్ను, కస్టమ్స్ సుంకం, రాష్ట్ర VAT, విలాస పన్ను, వినోద పన్ను, కొనుగోలు పన్ను, ప్రవేశ పన్ను, లాటరీ, పందెము మరియు జూదము పై పన్ను మొదలగునవి GSTలో కలపబడ్డాయి.

5. రాష్ట్రాల మధ్య వ్యాపారాలకు IGST : రాష్ట్రాల మధ్య వస్తు-సేవల సరఫరా జరిగినప్పుడు కేంద్రప్రభుత్వము IGST ను విధిస్తుంది.

6. Input Tax Credit : కొనుగోలుదారుడు వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు చెల్లించిన కొనుగోలు పన్నును వస్తువులను అమ్మేటప్పుడు చెల్లించే అమ్మకపు పన్ను నుండి భర్తీ చేసుకొనవచ్చును.

7. పన్ను విధించదగ్గ రంగాలు : GSTలో వస్తువుల పై మరియు సేవల పై రెండింటి పై పన్నును విధిస్తారు.

8. GST పన్ను రేట్లు : GST మండలి నాలుగు పన్ను రేట్లను GST పన్ను విధానములో ప్రతిపాదించారు. ఆ 4 పన్ను రేట్లు 0%, 5%, 12%, 18% మరియు 28%.

9. వ్యాపార వ్యాపారాలు : ఉత్పత్తిదారుడు/సేవలను అందించువారు/వర్తకుడు వార్షిక వ్యాపారం 20 లక్షల రూపాయలు మించితే GST క్రింద నమోదు చేసుకొనవలెను.

8) GST వివిధ రకాలను వివరించండి ?

A) ప్రపంచవ్యాప్తంగా GST ను VAT గా పిలుస్తారు. ఒకే పన్ను విధానము. GST ను మొదట 1954లో ఫ్రాన్స్ దేశములో అమలు చేసారు. ఇది ఒక పరోక్ష పన్ను. దీనిని వస్తువులు మరియు సేవలపైన విధిస్తారు. వివిధ దేశాలు వివిధ GST model లను అమలు చేస్తున్నారు.

GST
- ఏక GST (Single GST)
  - కేంద్ర GST (Central GST)
  - రాష్ట్ర GST (State GST)
- ద్వంద్వ GST (Dual GST)
  - ఉభయంకాని ద్వంద్వ GST (Non-Concurrent Dual GST)
  - ఉభయ ద్వంద్వ GST (Concurrent Dual GST)

1. ఏక GST (Single GST) : ఏక GST లేదా కేంద్రం లేదా రాష్ట్రం ఏదో ఒకటి GST ను విధించి వసూలు చేసుకుంటుంది. దీనిని రెండు రకాలుగా విభజించవచ్చును.

a) కేంద్ర GST (Central GST) : ఈ విధానంలో కేంద్ర ప్రభుత్వము GST ను విధించి మరియు వసూలు చేసుకొని రాష్ట్రాలకు పంపిణీ చేస్తారు.

ఉదాహరణ : ఆస్ట్రేలియా, చైనా

b) రాష్ట్ర GST (State GST) : రాష్ట్రాలు మాత్రమే వస్తు సేవలపై పన్ను విధిస్తుంది. కేంద్రం పూర్తిగా మినహాయింపబడుతుంది. రాష్ట్రాల ఆదాయం పెరుగుతుంది, కేంద్ర ఆదాయం తగ్గుతుంది.

ఉదాహరణ : అమెరికా

2. ద్వంద్వ GST (Dual GST) : ద్వంద్వ GST లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు GST ని విధిస్తాయి. ద్వంద్వ GST రెండు రకాలు

a) ఉభయం కాని ద్వంద్వ GST : ఈ పన్ను విధానంలో కేంద్రం సేవలపై మరియు రాష్ట్రం వస్తువులపై పన్ను విధిస్తాయి.

b) ఉభయ ద్వంద్వ GST : ఈ విధానంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు వస్తు సేవలపై పన్ను విధిస్తారు. దీనిని ఉభయ ద్వంద్వ GST అని అంటారు.

ఉదాహరణ : కెనడా, బ్రెజిల్, భారత దేశము

7) ద్వంద్వ GST అనగానేమి? దాని లక్షణాలు, ప్రయోజనాలను తెలపండి.

A) భారత దేశం ఒక సమాఖ్య దేశం కావున కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి GST పన్నును విధిస్తారు. దీనినే ద్వంద్వ GST అంటారు. కావున భారత దేశములో మనము ద్వంద్వ GST ను చూస్తాము. ఈ విధానములో ఒకేసారి కేంద్రం CGST ను, రాష్ట్రము SGST ను విధించి పన్ను వసూలు చేస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య వస్తువు మరియు సేవల సరఫరా జరిగితే దానిని IGST అని అంటారు.

ద్వంద్వ GST లక్షణాలు: ద్వంద్వ GST లక్షణాలు క్రింది విధముగా ఉన్నాయి.

1. సులభమైన పన్ను విధానము: ద్వంద్వ GST పన్ను విధానము సులభమైనది. పన్నును సులభముగా వర్తకులు లెక్కించవచ్చును.
2. పన్ను పై పన్ను భారం: వస్తువులు మరియు సేవల పెరిగిన విలువ పైన మాత్రమే పన్ను ను విధిస్తా(రు). పన్ను పై పన్ను భారం ఉండదు.
3. ఒకే పన్ను విధానము: కేంద్ర, రాష్ట్ర GST పన్ను విధింపు మరియు వసూలు ఒకేసారి జరుగు(ను).
4. Input Tax Credit: వర్తకులకు IT(C) సౌకర్యము అందుబాటులో ఉంటుంది.

5. పారదర్శకత : పన్ను విధానములో స్పష్టత మరియు పారదర్శకత ఉంటుంది.

6. సమాఖ్య విధానము : భారత దేశము సమాఖ్య దేశము. పన్ను విధానములో సమాఖ్య విధానమును భారత దేశము అవలంబిస్తున్నందున ద్వంద్వ GST ఎంతగానో అనుకూలము.

7. రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ పెరుగుదల : ద్వంద్వ GST వలన రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని పెంచుకుంటాయి.

8. పరిపాలన ఖర్చులలో ఆదా : ఈ పన్ను విధానము పరిపాలన ఖర్చులలో ఆదా చేస్తుంది.

9. వస్తువు ధరలో తగ్గుదల : GST వివిధ పరోక్ష పన్నులను విలీనము చేసుకున్నందున వస్తువు ధరలో తగ్గుదల ఉంటుంది.

ప్రయోజనాలు : ద్వంద్వ GST ప్రయోజనాలు క్రింది విధముగా ఉన్నాయి.

1. అనేక పన్నుల సంఖ్యలో తగ్గుదల : ద్వంద్వ GST అనేక కేంద్ర, రాష్ట్ర పన్నులను విలీనము చేసుకొని ఒకే పరోక్ష పన్నుగా ఏర్పడినది.

2. పన్ను రేటులో తగ్గుదల : వస్తు సేవల పై విధించే పన్ను రేటులో తగ్గుదల వచ్చినది.

3. పన్ను పై పన్ను భారం : పన్ను పై పన్ను భారం లేకుండా పెరిగిన విలువ పైన మాత్రమే GST ను విధిస్తారు.

4. సులభమైన పన్ను విధానము : ద్వంద్వ GST అనేది సులభమైన పన్ను విధానము. పన్ను ను లెక్కించుట [illegible]

5. పన్ను ఆదాయం పెరుగుదల : ద్వంద్వ GST కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయమును పెంచుతుంది.

6. పారదర్శకత : పన్ను విధింపు, వసూలు, తనిఖీలలో పారదర్శకత ఉంది.

7. ఒకే పన్ను రేటు : భారతదేశం అంతటా ఒకే ఒక పన్ను రేటు అమలులో ఉంటుంది.

8. సమాఖ్య విధానము : సమాఖ్య దేశమైన భారత దేశానికి ద్వంద్వ GST అనుకూలంగా ఉపయోగం.

9. ITC : ఈ పన్ను విధానంలో ITC సౌకర్యం ఉంది.

10. ఆర్థికాభివృద్ధి : దేశ ఆర్థికాభివృద్ధికి ద్వంద్వ GST తోడ్పడుతుంది.

11. వివాదాల నివృత్తి : కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక స్వాతంత్య్రానికి సంబంధించి ద్వంద్వ GST వివాదాల నివృత్తిని ప్రోత్సహిస్తుంది.

12. స్థిరత్వము : వ్యాపార సంస్థలకు ద్వంద్వ GST చాలా ప్రయోజనకారి మరియు వ్యాపార స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది.

13. అనవసర పోటీ : రాష్ట్రాల మధ్య అనవసర పోటీ ఉండదు.

లోపాలు : ద్వంద్వ GST లో క్రింది లోపాలు కలవు

1. ఆదర్శవంతమైన పన్ను విధానము : ద్వంద్వ GST అనేది ఈ మధ్యకాలములో అమలుపరచబడిన GST

దేనిలో ఇంకను మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. 17

2. అనేక రకాల పన్ను రేట్లు: GST పన్ను విధానములో వస్తువులు మరియు సేవలపైన 5%, 12%, 18% మరియు 28% పన్నును విధిస్తారు.

3. సాంకేతిక పరిజ్ఞానము: GST సాంకేతిక పరిజ్ఞానము పై ఆధారపడి ఏర్పడిన పన్ను విధానము. ఇది వ్యాపార వ్యయములను పెంచుతుంది.

4. కష్టతరము: ద్వంద్వ పన్ను విధానములో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండు వర్తకుని నియంత్రణ చేస్తాయి.

5. సేవ వ్యయములలో పెరుగుదల: GST వలన బ్యాంకింగ్, విమానయాన సేవలలో వ్యయమును పెంచినది.

6. కేంద్ర ప్రభుత్వమునకు తగ్గిన ఆదాయము: అనేక కేంద్ర పన్నులను GST లో కలపడం వలన కేంద్ర ప్రభుత్వ ఆదాయము తగ్గిపోయినది.

10) కేంద్ర వస్తు సేవల పన్ను (CGST) లక్షణాలను, ప్రయోజనాలను మరియు లోపాలను వివరించండి.

A) CGST అనేది కేంద్ర వస్తు సేవల పన్ను కేంద్ర ప్రభుత్వము వస్తువులు మరియు సేవలపైన విధిస్తుంది. కేంద్ర ప్రభుత్వము పన్నులను విధించి వసూలు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిణీ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను విధించే అధికారము ఉండదు

CGST లక్షణాలు: CGST లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. పన్ను విధింపు: CGST ను వస్తువులు మరియు సేవల పైన లేదా రెండింటి పైన విధిస్తారు.

2. నియంత్రణ: CGST పన్ను విధానము కేంద్ర ప్రభుత్వము చే నియంత్రణ చేయబడుతుంది.

3. ప్రత్యేక శాసనము: కేంద్ర ప్రభుత్వము ప్రత్యేక శాసనము ద్వారా CGST ను విధిస్తుంది.

4. మినహాయింపబడిన వస్తువులు: మినహాయింపబడిన వస్తువుల పై GST ఉండదు.

5. సరఫరా గొలుసు: వస్తువు యొక్క ఉత్పత్తి దశ నుండి పంపిణీ దశ వరకు ప్రతి దశలకు GST వర్తిస్తుంది.

6. ఆదాయ పంపిణీ: CGST పన్ను విధానములో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వములకు ఆదాయ పంపిణీ చేస్తుంది.

ప్రయోజనాలు: CGST ప్రయోజనాలను క్రింద వివరించబడినవి.

1. సమగ్ర పన్ను: CGST అనేది వస్తు, సేవల పైన విధించేటువంటి సమగ్ర పన్ను.

2. పరిపాలన: కేంద్ర ప్రభుత్వము CGST విధింపు పరిపాలనను చేస్తుంది.

3. పన్ను పై పన్ను భారం: CGST పన్ను విధానములో పన్ను పై పన్ను భారం ఉండదు.

4. న్యాయ ఆదాయం : రాష్ట్రాల మరియు ప్రభుత్వాల న్యాయమైన CGST ఆదాయం కలిగిస్తుంది.

5. ఆదాయ పెరుగుదల : CGST కేంద్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందిస్తుంది.

6. ఒకే మార్కెట్ : దేశమంతా ఒకే మార్కెట్‌గా ఆవిర్భవించడానికి CGST దోహదపడుతుంది.

7. సులభ వస్తు సేవల రవాణా : CGST వలన దేశంలో సులభంగా, వేగవంతంగా వస్తు సేవలను రవాణా చేయు వీలున్నది.

8. ఒకే పన్ను రేటు : CGST ఏక పన్ను రేటును దేశమంతా విధిస్తుంది.

లోపాలు : CGST లో అనేక రకాల ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిలో క్రింది లోపాలు కనబడతాయి.

1. విపరీతమైన మార్పులు : CGST కొరకు రాజ్యాంగంలో సవరణలు చేయవలసిన ఆవశ్యకతను సూచిస్తుంది.

2. ఆర్థిక సమాఖ్య విస్తరణ : ఇది ఆర్థిక సమాఖ్య విధానమును పూర్తిగా విస్తరిస్తుంది.

3. సంక్లిష్ట పన్ను విధానము : CGST కేంద్ర ప్రభుత్వము చేత విధింపబడి, వసూలు చేయబడే పన్ను. ఇది సంక్లిష్టమైన పన్ను విధానము.

4. రాష్ట్రాలకు పన్ను ఆదాయము : కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్ను ఆదాయ పంపిణీలో ఏకాభిప్రాయము ఉండదు.

5. కేంద్రము పై ఆధారపడుట : రాష్ట్రాలు నిధుల కొరకు కేంద్ర ప్రభుత్వము పై ఆధారపడవలెను.

11) SGST లేదా రాష్ట్ర వస్తు సేవల పన్ను గురించి వ్రాయండి

A) వస్తు సేవల పన్నులో ఒక భాగము SGST. దీని రాష్ట్ర వస్తు సేవల పన్ను. SGST చట్టం ఈ పన్ను విధానమును నియంత్రణ చేస్తుంది. ఈ విధానము రాష్ట్రాలు మాత్రమే పన్ను విధింపు మరియు వసూలు చేస్తాయి. కేంద్ర ప్రభుత్వము పూర్తిగా పన్ను విధింపు నుండి ఉపసంహరింపబడుతుంది. ఈ మేరకు SGST పన్ను విధానము ఏర్పాటు చేసుకున్నది.

SGST లక్షణాలు: SGST లక్షణాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

1. పన్ను విధింపు: ఈ పన్ను విధానములో రాష్ట్ర ప్రభుత్వాలు పన్నును విధిస్తాయి.
2. ఏక పన్ను: రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే పన్నుని విధిస్తాయి కనుక పన్ను ఒకటే ఉంటుంది.
3. పన్ను పై పన్ను భారం: దీనిలో పన్ను పై పన్ను లెక్కింపు ఉండదు.
4. పరిపాలన వ్యవహారములో అధికారం: ప్రభుత్వ పరిపాలన వ్యవహారములో SGST అధికారం చూపిస్తుంది.
5. విభిన్న GST రేటులు: ప్రతి రాష్ట్రము GST రేటును నిర్ణయించుకొనే అవకాశంలో స్వాతంత్ర్యం కలిగివుంది.
6. కేంద్ర పన్ను లేకపోవడం: కేంద్ర ప్రభుత్వము పన్నును విధించే అధికారము ఉండదు.

7. ఆర్థికాభివృద్ధి : SGST దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

8. రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం పెరుగుదల : SGST రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాన్ని పెంచుతుంది.

9. సులభమైన పన్ను విధానము : SGST ను లెక్కలు చేసుకొనుట మరియు లెక్కించుట సులభము.

ప్రయోజనాలు : SGST వలన క్రింది ప్రయోజనాలు కలవు.

1. సులభమైన పన్ను విధానము : రాష్ట్ర ప్రభుత్వాల చేత విధింపబడే పన్ను విధానము కాబట్టి ఇది సులభమైనది.

2. ఏకరూపత : విస్తృత సంఖ్యలో రాష్ట్రాలు కల దేశములకు SGST వలన చాలా ఏకరూపముగా ఉంటుంది.

3. కేంద్ర పన్ను : కేంద్ర ప్రభుత్వము పన్నును వస్తువుల పై లేదా సేవల పైన విధించదు.

4. ఆదాయము : రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయమును పెంచుతుంది.

5. ITC సౌకర్యము : SGST పన్ను విధానములో ITC సౌకర్యము కలదు.

6. పన్ను పై పన్ను భారం : పన్ను పై పన్ను భారం ఉండదు. పెరిగిన విలువ పైన మాత్రమే పన్నును లెక్కిస్తారు.

7. తక్కువ పరిపాలన వ్యయాలు : రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన వ్యయాలను తగ్గిస్తుంది.

8. ఏక పన్ను : రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే పన్నును విధిస్తాయి కాబట్టి SGSTలో ఏక పన్ను ఉంటుంది.

9. ఆర్థికాభివృద్ధి : SGST వేగ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

లోపాలు : SGSTలో ఈ క్రింది లోపాలను చూడవచ్చును.

1. కేంద్ర ఆదాయం తగ్గుదల : SGSTలో రాష్ట్ర ప్రభుత్వాలు పన్నును విధిస్తాయి కనుక కేంద్ర ప్రభుత్వ ఆదాయము తగ్గిపోతుంది.

2. రాజ్యాంగ సవరణలు : SGST అమలు రాజ్యాంగ సవరణలను తీవ్ర మార్పులను కోరుతుంది.

3. సంపదలో వ్యత్యాసాలు : ఎక్కువ ఆదాయాల వివిధ రాష్ట్రాలు తమ పన్ను ఆదాయమును పెంచుతూ పెరిగిన సంపదలో వ్యత్యాసాన్ని సృష్టిస్తుంది.

4. పన్ను రేటులో ఏకరూపత లేకపోవడం : ప్రతి రాష్ట్రము తన పన్ను రేటును తానే నిర్ణయిస్తుంది.

5. పెను మార్పులు : ఈ పన్ను విధానము ఆర్థిక వ్యవస్థలో, నిధుల కేటాయింపులో పెను మార్పులను సృష్టిస్తుంది.

6. అనవసర పోటీ : రాష్ట్రాల మధ్య అనవసరమైన పోటీని కలుగచేస్తుంది.


7. సమాఖ్య విధాన విస్తరణ : సమాఖ్య విధానమును SGST పూర్తిగా విస్తరిస్తున్నది.

53

12) సప్లయ్ అనగా నేమి? సప్లయి పరిధిని వివరింపుము?
(లేదా) GST పరిధి క్రిందకు వచ్చే వ్యవహారాలను తెలుపండి

A) వ్యాపార విస్తరణకు లేదా కొనసాగింపు భాగంగా కొంత విలువ జరిగే అమ్మకం, బదిలీ, వస్తు మార్పిడి, లైసెన్స్, లీజు, అద్దె డిస్పోజల్ వంటి వాటిని వస్తువులు మరియు సేవల సరఫరా అని అంటారు. వస్తు సేవల పన్ను అనగా మానవ వినియోగిత మద్యం మినహా వస్తు సేవల సరఫరా పై విధించబడే పన్ను. GST పన్ను విధించదగ్గ సరఫరా వ్యవహారాలను మాత్రమే పరిగణలోకి తీసుకుంటుంది. ఇది CGST చట్టంలో Section 7(1) లో పొందుపరచబడినది. CGST చట్టంలో Section 7(3) మండలి ప్రతిపాదించిన సరఫరాను GST క్రింద తీసుకోవచ్చని తెలిపినది.

GST క్రింద వచ్చే వ్యవహారాలను క్రింది diagram ద్వారా చూడవచ్చును.



1. పన్ను విధించదగ్గ సప్లయి : GST అనేది పన్ను విధించదగ్గ సప్లయి పైన విధించబడుతుంది. పన్ను విధించదగ్గ సప్లయి క్రింది వాటిని కలిగి ఉంటుంది.

A) భిన్న రకాల సప్లయి : సప్లయి అనేది భిన్న రకాల వస్తువులు లేదా సేవల సప్లయి లేదా రెండు కలిసినవి. ఇది అమ్మకం, బదిలీ, వస్తు మార్పిడి, ఇచ్చిపుచ్చుకోవడం, లైసెన్స్, అద్దె, లీజు, డిస్పోజల్ రూపములో ఉంటుంది. ఈ కార్యకలాపాలు వ్యాపార సంబంధమై ఉండి, వ్యక్తుల మధ్య, హిందూ ఉమ్మడి కుటుంబము, కంపెనీ, సహకార సంఘము, స్థానిక ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము, ట్రస్టు మధ్య జరిగి ఉండాలి.

B) సేవల దిగుమతులు : సేవల దిగుమతి అనేది సేవలకు మాత్రమే వర్తిస్తుంది. వ్యాపార సంబంధిత సేవలు ప్రతిఫలం తో కూడినవై ఉండాలి. సేవలను అందించే వ్యక్తి విదేశాలలో ఉండాలి. సేవలను తీసుకొను వ్యక్తి భారత దేశములో ఉండాలి. వ్యక్తి అనగా వ్యక్తి లేదా కంపెనీ అయి ఉండవచ్చును.

(C) ప్రతిఫలం లేని సరఫరా : కొన్ని సందర్భాలలో ప్రతిఫలం లేని వస్తువులు మరియు సేవల సప్లయిని పన్ను పరిధిలోకి తీసుకురావాలి. అవి ఈ క్రింది విధములుగా ఉన్నాయి.

i) వ్యాపార స్థిరాస్తులు పూర్తిగా అమ్మివేయు సందర్భంలో
ii) సంబంధిత వ్యక్తుల మధ్య రూ. 50,000 కు మించకుండా వస్తు సేవల సరఫరా
iii) యజమాని మరియు ఏజెంట్ల మధ్య వస్తువుల సరఫరా జరిగితే అది పన్ను పరిధిలోకి వస్తుంది.

D) వస్తువులు మరియు సేవలుగా పరిగణించే సరఫరా: CGST చట్టం షెడ్యూల్ II కింది వ్యవహారాలను సరఫరాగా భావించబడ్డాయి. అవి i) బదిలీ, ii) భూమి మరియు భవనాలు iii) వ్యాపార ఆస్తుల బదిలీ iv) సేవల సరఫరా మరియు v) వస్తువుల సరఫరా మొదలగునవి;

II GST మండలి పరిగణించిన వస్తు సేవల సరఫరా: CGST చట్టం Section 7(3) కింద ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలను GST మండలి సిఫారసు పై వస్తు సేవల సరఫరాగా పరిగణించవచ్చును.

13) పన్ను విధించబడని సరఫరా గురించి [illegible]

A) షెడ్యూల్ III లో పన్ను విధించబడని సరఫరా గురించి తెలుపబడినది. CGST చట్టం Section 7(2) ప్రకారం షెడ్యూల్ III లో తెలిపిన వ్యవహారాలు ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు లేదా ప్రజా సంస్థలు చేసిన ఏదైనా వస్తు సేవల సరఫరాను పన్ను విధించబడని సరఫరా [illegible]

అవి ఈ క్రింది విధముగా వున్నవి.

1. యజమాని ఉద్యోగస్తుని సేవలు : ఉద్యోగస్తుడు యజమానికి చేసిన సేవకు గాను యజమాని ఇచ్చే ప్రతిఫలము సేవల సరఫరాగా భావించకూడదు.

2. కోర్టు సేవలు : కోర్టులో కేసు నమోదు చేయు వ్యక్తి నుండి నమోదు రుసుము, ఇతర రుసుములను వసూలు చేసి ఆ వ్యక్తికి సేవలను అందింపబడం జరుగుతుంది. ఇది సేవల సరఫరా కాదు.

3. MP, MLA మరియు ఇతర ప్రజా నాయకుల సేవలు : MP, MLA మరియు ఇతర ప్రజా నాయకులు అందించే సేవలను సేవ సరఫరాగా తీసుకొనకూడదు.

4. అంత్యక్రియల సేవలు : అంత్యక్రియలు కు సంబంధించిన సేవల పై పన్ను విధింపబడదు.

5. భూమి భవనాల అమ్మకం : భూమి, భవనాల అమ్మకం స్థిరాస్థి అమ్మకం. కావున వస్తు సేవల సరఫరా క్రిందకు రాదు.

6. లాటరి, పందెములు మరియు జూదము : లాటరి, పందెములు మరియు జూదము న్యాయాత్మకం కాని చర్యలు. వీటిని వస్తు సేవల సరఫరాగా భావించకూడదు.

# UNIT - III

## Taxes and Duties

1) Explain the principles of Tax Subsumation ? or Explain the principles of GST ?

A) Answer in the II unit - 1 question

2) Briefly explain the taxes subsumed under GST ? (or) Explain the central and state taxes subsumed under GST ?

A) India is a Union of States. The tax structure of Government is federal in nature. The taxation policy of a state aims to collect tax revenue to fund public services, industrial growth, promoting exports, regulating imports, generating employment and economic progress of the country. In India central Government gets revenue from income tax, excise and customs duty, state Government gets revenue from sales tax, excise on liquor, tax on agricultural income and Local Government will get tax revenue from octroi, house property etc. All these taxes result in the cascading effect of taxes. The main objective of dual GST which is implemented in India is to remove the multiplicity of tax levies and thereby

# UNIT - III

## Taxes and Duties

1) Explain the principles of Tax Subsumation ?
or Explain the principles of GST ?

A) Answer in the II unit - 1 question

2) Briefly explain the taxes subsumed under GST ? (or) Explain the central and State taxes Subsumed under GST ?

A) India is a Union of States. The tax structure of Government is federal in nature. The taxation policy of a state aims to collect tax revenue to fund public services, industrial growth, promoting exports, regulating imports, generating employment and economic progress of the country. In India central Government gets revenue from income tax, excise and customs duty, state Government gets revenue from Sales tax, excise on Liquor, tax on agricultural income and Local Government will get tax revenue from octroi, house property etc. All these taxes result in the cascading effect of taxes. The main objective of dual GST which is implemented in India is to remove the multiplicity of tax levies and thereby

removing the effect of cascading taxes. GST which is commonly described as indirect, comprehensive, broad based consumption tax will subsume many indirect taxes levied by central or state Governments and allow free flow of tax credit to both central and State Governments.

Taxes subsumed under GST: GST will subsume various central and state taxes levied under the old tax system. There are 23 taxes and 17 cesses which have been subsumed in GST.

Central Taxes to be subsumed in GST:

The following central taxes are subsumed under GST.

i) Central Excise duty under Central Excise Act 1944 (CENVAT)

ii) Additional Excise duty

iii) Excise duty levied under Medicinal and Toilet preparations Act, 1955.

iv) Service Tax

v) Additional Customs Duty commonly known as Countervailing Duty (C.V.D)

vi) Special Additional Duty of customs

vii) Central Surcharge

viii) Central Cesses

State Taxes to be subsumed in GST: following state taxes are subsumed under GST.

i) Sales tax / VAT

ii) Entertainment tax (other than tax levied by local bodies)

iii) Central Sales tax (levied by Centre and collected by State)

iv) Octroi duty

v) Entry tax

vi) purchase tax

vii) Luxury tax

viii) Lottery tax

ix) Betting and gambling tax

x) State surcharges

xi) Taxes on advertisement

xii) State cesses.

3) Explain the various taxes and duties outside the purview of the GST?

A) GST is one of the biggest indirect tax reform in India since independence. Though most of the

major indirect taxes are subsumed under GST, there are still certain products on which indirect taxes will not be covered. These taxes are outside the purview of the GST and they are as follows:

Taxes and duties outside the purview of the GST:

1. Excise duty on tobacco, liquor and petroleum products
2. State VAT on alcoholic liquor,
3. State sales tax on petroleum products
4. Entertainment tax levied by municipality, panchayat, Regional council and District council.
5. Electricity duty
6. Mandi fee
7. property tax
8. State stamp duty
9. Vehicle tax
10. Entry tax and toll tax
11. Road tax
12. Customs duty

13. Central Stamp duty

14. Taxes on income

15. Wealth or gift tax

16. Terminal taxes on goods and passengers

17. Taxes on Railway fares and freights and

18 clean environment cess etc.

4) What is the treatment of following under GST?

(a) Supply of alcoholic liquor

(b) Tax on petroleum products

(c) Tax on tobacco products

(d) Taxation of services (or) Explain tax treatment of specific goods outside GST?

A) There are certain products which are not covered under GST such as alcoholic liquor, petroleum products, tobacco products etc. Sales Tax / VAT could be continued to be levied on the above products. Business owners making sale or purchase of these products must understand the specific tax requirements that will still be imposed beyond GST assessements.

Treatment of Specific Goods: Tax treatment of specific goods such as alcoholic liquor, petroleum products, tobacco products is explained in the

following lines.

(a) Supply of alcoholic liquor for human consumption : Goods and Service tax means any tax on supply of goods or services or both except taxes on supply of alcoholic liquor for human consumption. According to constitution Amendment 122, supply of alcoholic liquor for human consumption has been excluded from GST. Hence, it is outside the purview of GST.

i) Alcohol products for human consumption would continue to be exclusively taxed by the State Governments

ii) VAT is levied on alcohol purchases.

iii) State Excise duty presently levied on the manufacture of alcohol will be continued to be levied by the States.

iv) Revenue from State excise taxes imposed on alcohol brings 25 percent of total revenue. for this reason it is kept outside the purview of GST.

(b) Tax on petroleum products : The full range of petroleum products such as

petroleum crude, High speed diesel, Motor Spirit, natural Gas and Aviation Turbine fuel are kept outside GST. VAT or Sales tax on petroleum products contributes 33 percent of state revenue. The decision to exclude petroleum products outside the purview of GST is to provide fiscal security to states and ensure that there is a minimum guaranteed income under the proposed GST regime.

1. Central Government levies excise duty on the manufacture of petroleum product.

2. State Government levies sale tax/VAT on the sale of petroleum products.

3. VAT or sales tax on petroleum products brings 33 percent of revenue to state Government.

4. On Inter state sale of petroleum products, central Sales Tax would continue.

5. To protect the revenue interest of both state and central Govt petroleum products are kept outside GST.

(C) Tax on tobacco products: Indian Government is getting a lot of revenue

From the sale of tobacco products such as cigarettes, bidi, chewing tobacco, zarda etc. 11 % of tobacco is consumed in the form of legal cigarettes and the balance of 89 % is consumed in other forms. Over 120 million Indian smoke and 10 % of the world's tobacco smokers live in India.

1. Excise duty is charged on the manufacture of tobacco products at different rates like

   Cigaratte :- 64 %
   Bidi — 22 %
   Chewing products — 88 %

2. The Government inorder to reduce tobacco consumption raises the price of tobacco products through increase in excise duty.

3. Tobacco products is one of the items that attract the maximum amount of GST which ranges from 11 % to 290 %.

4. Under GST, there will be an additional cess charged on the tobacco products

5. Cigarettes will be charged at the rate of 28 % and additional cess upto 21 %

6. Chewing tobacco products will be charged at the rate of 28% and an additional cess up to 142%.

(d) Taxation of Services : GST shall be levied on supply of services on both Intra state and Inter state.

i) In case of Intra state supply of services both CGST is levied and collected by the Central Government and SGST is levied and collected by respective State Government where services are consumed.

ii) In case of Intra UT supply of services also both CGST is levied and collected by the Central Government and UTGST is levied and collected by the respective UT Government where services are consumed.

iii) Inter state / UT supply of services means supply of services from one state to another state or UT, where IGST shall be levied by the central Govt and collected by the destination state Govt.

iv) Government has finalised four tax rates that will apply to services namely 5%, 12%, 18% and 28%.

v) Education and heathcare services are exempted under GST

vi) Transportation services to be taxed at 5%

vii) 5 star and AC restaurants to attract higher taxes at 28%.

viii) Telecom and financial services are to be taxed at 18%.

# UNIT - IV

## అంతర్రాష్ట్ర వస్తు సేవల పన్ను

1) ఏకీకృత వస్తు సేవల పన్ను గురించి వివరించండి? లేదా అంతర్రాష్ట్ర వస్తు సేవల పన్ను విధానాన్ని తెలపండి? లేదా IGST గురించి వివరించండి? దాని లక్షణాలను తెలపండి? లేదా భారతదేశములో IGST మోడల్ గూర్చి వివరించండి.

A) ఏకీకృత వస్తు సేవల పన్ను (IGST) అనేది GST లో ఒక భాగము. GST లో ప్రస్తుతం మూడు వివిధ పన్నులు అనగా CGST, SGST మరియు IGST లు. ఇది ఒక పరోక్ష పన్ను. ఇది ఒకే దేశము ఒకే పన్ను అనే భావనపై ఆధారపడి ఏర్పడిన పరోక్ష పన్ను. IGST చట్టము క్రింద ఈ పన్ను పనిచేస్తుంది. వస్తువులు మరియు సేవలు రెండు వేరు వేరు రాష్ట్రాల మధ్య సరఫరా అవు నప్పుడు IGST ను విధిస్తారు. ఈ సరఫరా క్రింద చెప్పబడిన నాలుగు విధానములలో ఏదైన కావచ్చును.

ఒక రాష్ట్రము మరియు వేరొక రాష్ట్రము మధ్య
(లేదా)
ఒక రాష్ట్రము మరియు ఒక కేంద్ర పాలిత ప్రాంతం మధ్య
(లేదా)
ఒక కేంద్ర పాలిత ప్రాంతము మరియు వేరొక కేంద్ర పాలిత ప్రాంతము మధ్య (లేదా)
ఒక కేంద్ర పాలిత ప్రాంతము మరియు ఒక రాష్ట్రము మధ్య

IGST లక్ష్యాలు లేదా ఉద్దేశాలు; IGST చట్టం 2017 ప్రకారం IGST లక్ష్యాలు క్రింది విధముగా వున్నవి.

1. రెండు రాష్ట్రాల మధ్య జరిగే వస్తువు లేదా సేవల లేదా రెండింటి సరఫరా పై IGST ని విధించాలి. కాని ఇది మానవ వినియోగిత మద్యము పై వర్తించదు.
2. కేంద్రం, రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య పన్ను పంపిణీని తెలియచేస్తుంది.
3. భారతదేశము దిగుమతి చేసుకున్న వస్తువులపై IGST ను విధిస్తారు.
4. కేంద్ర ప్రభుత్వానికి కొన్ని మినహాయింపులను ఇవ్వడానికి అధికారమును ఇస్తుంది.
5. సరఫరా ఏది రాష్ట్రాల మధ్య లేదా రాష్ట్రం లోపల ఏది నిర్ణయిస్తుంది.
6. సరఫరా ప్రదేశమునకు సంబంధించిన విధానములను తెలుపుతుంది.
7. సరఫరాదారులకు online ద్వారా చెల్లింపులు చేసే సౌకర్యములను కలిగిస్తుంది.
8. భారతదేశమును వదలి వెళ్లుతున్న పర్యాటకుల చెల్లించాల్సిన Input tax ను తిరిగి చెల్లిస్తుంది.
9. భారతదేశము లో జరిగే సేవల దిగుమతుల పై IGST పన్ను విధిస్తారు.

10. CGST చట్టం 2017 ప్రకారము సరఫరా నిర్వచనము, ప్రదేశము, సమయము, Input tax Credit, పన్ను చెల్లింపు, విలువ నిర్ధారణ, ఆడిట్ తనిఖీ, పన్ను తిరిగి పొందుట మొదలగు అంశాలు IGST లో పొందు పరచ బడినవి.

2) IGST యొక్క లక్షణాలను వివరించండి?

A) IGST అనగా ఏకీకృత వస్తు సేవల పన్ను. ఇది GST లో ఒక భాగము. మూడు రకాల GST లో IGST ఒకటి. వస్తు సేవల సరఫరా రాష్ట్రాల మధ్య జరిగినప్పుడు IGST ను విధిస్తారు.

IGST లక్షణాలు: IGST లక్షణాలు క్రింది విధముగా ఉన్నాయి.

1. IGST అనేది ఒక సమగ్రమైన పన్ను. ఇది CGST మరియు SGST ల యొక్క కలయిక.

IGST = CGST + SGST.

2. అంతర్రాష్ట్ర వ్యవహారాలు జరిగినప్పుడు గమ్య రాష్ట్రములోని (వస్తువులు చివరగా అమ్మిన రాష్ట్రాన్ని) అమ్మకం దారుడు IGST ను విధిస్తాడు.

3. IGST ను చెల్లించడానికి అమ్మకందారుడు Input CGST ను Input SGST ను ఉపయోగిస్తాడు.

4. ప్రభుత్వము నకు అమ్మకందారుడు నికర IGST ని చెల్లిస్తాడు.

| | | |
|---|---|---|
| అమ్మకాలపైన చెల్లించిన IGST | | xxx |
| తీ॥ Input CGST | xxx | |
| Input SGST | xxx | xxx |
| | | xxx |
| నికర పన్ను భాధ్యత లేదా నికర IGST | | |

5. అంతర్ రాష్ట్ర వ్యవహారాలు చేయునప్పుడు ప్రతి అమ్మకందారుడు లేదా కొనుగోలుదారుడు తన వస్తువుల యొక్క వివరాలను తెలియపరచిన నమూనాలో నమోదు చేయవలెను. నమోదు నిర్ణీత సమయంలో నమోదు చేయవలెను. Input SGST ని output IGST సమయములో Input చెల్లింపుకు వినియోగించిన దానిని కూడా నమోదు చేయవలెను.

6. కేంద్ర ప్రభుత్వాలు గమ్యరాష్ట్రానికి లేదా వస్తువులు చివరగా అమ్మిన రాష్ట్రానికి Input IGST ని, SGST ని చెల్లింపుకు వినియోగించాలి.

7. దిగుమతి రాష్ట్ర కొనుగోలుదారుడు తను చెల్లించిన పన్నును పొందడానికి (Input Tax credit) IGST నుండి అవకాశము కలదు.

8. IGST యొక్క పరిపాలన CGST లో కలిసి ఉంటుంది. దీనిని కేంద్ర ప్రభుత్వము చూసుకుంటుంది.

3. IGST యొక్క ఉపయోగాలను తెలపండి?

A. IGST చట్టము ప్రకారము, IGST అనగా అంతర్ రాష్ట్ర పన్ను లేదా ఏకీకృత వస్తు సేవల పన్ను. అంతర్ రాష్ట్రాల మధ్య వస్తు సేవల సరఫరా జరిగినప్పుడు IGST ను విధిస్తారు. IGST చట్టము భారతదేశ మొత్తానికి వర్తిస్తుంది.

IGST యొక్క ప్రయోజనాలు:

1. సులభమైన పన్ను విధానము: IGST అనేది సులభమైన పన్ను విధానము. పన్ను చెల్లింపు దారులపై అదనపు పన్ను భారము ఉండదు. పాత పన్ను విధానమును మార్పు చేసి IGST ను ప్రవేశపెట్టారు.

2. పన్ను పరిపాలన: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యములో IGST పరిపాలన జరుగుతుంది కావున ఇది చాలా సులభమైనది.

3. తక్కువ వ్యయము: ప్రభుత్వ పరిపాలన వ్యయము మరియు వ్యాపార సంస్థలపై IGST తక్కువ పన్ను భారమును విధిస్తుంది.

4. మధ్యవర్తిత్వ పన్ను చెల్లింపులు తొలగించడం: రెండు రాష్ట్రాల మధ్య విధించే ఏకీకృత వస్తువు మరియు సేవల పన్ను అయిన IGST, CGST మరియు SGST ల మొత్తానికి సమానమైనది.

5. గమ్య ఆధారిత సూత్రము: IGST అనేది గమ్య ఆధారిత పన్ను. అనగా వినియోగదారుడు

అంతిమముగా వస్తుసేవలను వినియోగించే రాష్ట్రములు IGST పన్నును విధిస్తారు.

6. పన్ను రేటులు : IGST నియమాలలో CGST మరియు SGST పన్ను విధానములో వుండే పన్ను రేటులు వున్నాయి.

7. స్వీయ పర్యవేక్షణ నియమాలు : IGST అనేది కేంద్ర ప్రభుత్వము చేత పర్యవేక్షించబడే పన్ను విధానము కావున స్వీయ పర్యవేక్షణకు అవకాశము వుంటుంది.

8. Input Tax Credit : ఈ పన్ను విధానములో Input Tax Credit కూడా పన్ను చెల్లింపుదారులు Input Tax Credit సౌకర్యాలను పొందవచ్చును.

9. ఆర్థికాభివృద్ధి : ఇది దేశ ఆర్థికాభివృద్ధికి మరియు ఆర్థిక పెరుగుదలకు దోహదపడుతుంది.

10. సమగ్ర పన్ను : దీనిని సమగ్ర పన్నుగా చెప్పవచ్చును. ఇది వస్తువు మరియు సేవల సరఫరా రెండింటిపైన విధిస్తారు కావున ఇది సమగ్రమైన పన్ను విధానము.

11. కంప్యూటరీకరణ : అంతరాష్ట్ర డీలర్లకు, కేంద్ర మరియు రాష్ట్రాలలో కంప్యూటరీకరణ కనిష్టముగా వుంటుంది.

12. ఎలక్ట్రానిక్ నమోదు మరియు కార్యకలాపాలు: అంతరాష్ట్ర డీలర్ల ఎలక్ట్రానిక్ మాధ్యమాల

ద్వారా నమోదు చేసుకొని పన్ను కార్యకలాపాలను ఎలక్ట్రానిక్ mail ద్వారా పంపవలెను.

13. Refund ను తిరిగి పొందే అవకాశము లేదు; ఎగుమతి రాష్ట్రము పన్నును తిరిగి పొందే అవకాశము లేదు. ITC (Input Tax credit) ను ఎగుమతి రాష్ట్రము అనగా వస్తువులు ఉత్పత్తి చేసే రాష్ట్రము claim చేయలేదు.

14) సరఫరా స్వభావమును నిర్ణయించే అంశాలను తెలపండి? (లేదా) అంతరరాష్ట్ర సరఫరా మరియు రాష్ట్ర అంతర్ సరఫరా విధానమును వివరించండి? (లేదా) భూభాగ నీటికి సంబంధించిన సరఫరా అనగానేమి? (లేదా) GST పన్ను విధానము క్రింద వచ్చే వ్యవహారాలను తెలపండి?

A) GST విధానములో పన్ను విధించాలంటే ముందుగా సరఫరా స్వభావాన్ని తెలుసుకోవలసి ఉంటుంది. సరఫరా స్వభావము ఆధారముగా సరఫరా అనేది అంతరరాష్ట్ర సరఫరానా లేదా రాష్ట్ర అంతర్ సరఫరా అని అంచనా వేయవచ్చును. తరువాతనే పన్ను విధించడం జరుగుతుంది. సరఫరా స్వభావమును క్రింద చూడవచ్చును.

సరఫరా స్వభావము

- అంతర రాష్ట్ర సరఫరా
- రాష్ట్ర అంతర్ సరఫరా
- భూభాగ నీటికి సంబంధించిన సరఫరా

I అంతర్ రాష్ట్ర సరఫరా వ్యవహారాలు: IGST చట్టమ్ము Section 7 ప్రకారము అంతర్ రాష్ట్ర వ్యవహారాల క్రింద అంశాలను కలిగి ఉంటుంది. వాటిపైన మాత్రమే IGST పన్నును విధిస్తారు.

(i) అంతర్ రాష్ట్ర వస్తువుల సరఫరా: రాష్ట్రాల మధ్య సరఫరా అనగా వస్తు సరఫరా చేయు సరఫరాదారుడు మరియు సరఫరా ప్రదేశము రెండు వేరు వేరు అయిన ప్పుడు. దానినే అంతర్ రాష్ట్ర సరఫరా అని అంటారు. ఇది రెండు రాష్ట్రాల మధ్య లేదా రెండు కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య లేదా ఒక రాష్ట్రము మరియు ఒక కేంద్ర పాలిత ప్రాంతము మధ్య జరుగుతుంది. దీనిని IGST చట్టము Section 7 (1) లో పొందుపరచారు.

(ii) వస్తువుల దిగుమతి: వస్తువుల దిగుమతి అనగా భారతదేశము వెలుపల నుండి దిగుమతి చేసుకున్న వస్తువులు. దీనిలో రెండు వేరు వేరు దేశాల మధ్య వస్తువుల సరఫరా జరుగుతుంది. ఇది IGST చట్టము Section 7 (2) లో వివరించబడినది.

(iii) అంతర రాష్ట్ర సేవల సరఫరా: IGST చట్టము Section 7 (3) ప్రకారము అంతర రాష్ట్ర సేవల సరఫరా అనగా సేవల సరఫరా చేయు సరఫరాదారుడు మరియు సరఫరా ప్రదేశము రెండు వేరు వేరు అయినప్పుడు దానిని అంతర్ రాష్ట్ర సేవల సరఫరా అని అంటారు.

(iv) సేవల దిగుమతి: IGST చట్టము Sec 7(4) ప్రకారము భారతదేశ వెలుపల నుండి సేవలను దిగుమతి చేసుకుంటే దానిని సేవల దిగుమతి అని అంటారు.

(V) అంతరాష్ట్ర వస్తువు లేదా సేవలు లేదా రెండు; వీటిలో రెండు రకాల సరఫరాలు ఉంటాయి, IGST చట్టము ప్రకారము Sec 7(5) దీనికి సంబంధించినది.

(a) సప్లయిదారుడు భారతదేశములో ఉండి సప్లయి ప్రదేశము భారతదేశ వెలుపల వున్నట్లయితే వస్తువు లేదా సేవల లేదా రెండింటి సరఫరాను అంతరాష్ట్ర సరఫరాగా భావించబడతెను.

(b) SEZ ( Special Economic Zone) కు లేదా SEZ నుండి వస్తువులను లేదా సేవలను సరఫరా చేసినప్పుడు IGST విధించబడుతుంది.

II అంతర్గత రాష్ట్ర సరఫరా : IGST చట్టము 2017 Sec 8 అంతర్గత రాష్ట్ర సరఫరాకు సంబంధించిన వ్యవహారాలను వివరించినది. అవి.

(i) అంతర్గత రాష్ట్ర వస్తువుల సరఫరా : IGST చట్టము 2017 Sec 8 (1) ప్రకారము వస్తువుల సప్లయిదారుడు మరియు వస్తువుల సరఫరా ప్రదేశము ఒకే రాష్ట్రములో ఉంటే దానిని అంతర్గత రాష్ట్ర వస్తువుల సరఫరా అని అంటారు.

(ii) అంతర్గత రాష్ట్ర సేవల సరఫరా : IGST చట్టము 2017 Se 8 (2) ప్రకారము సేవలను సరఫరా చేయు వ్యక్తి మరియు సేవలను సరఫరా చేయు ప్రదేశము ఒకే రాష్ట్రములో లేదా ఒకే కేంద్రపాలిత ప్రాంతములో ఉంటే దానిని అంతర్గత రాష్ట్ర సేవల సరఫరా అని అంటారు.

III భూభాగ జలాలకు సంబంధించిన సరఫరా: [GST
చట్టము 2017 Sec 9 భూభాగ జలాలకు సంబంధించి
సరఫరా వివరాలను తెలుపుతుంది. భూభాగ జలాలు
తీర ప్రాంతం నుండి 12 నాటికల్ మైల్ దూరాన్ని కలిగి
ఉంది అందులో భాగమైన గుంటలు, అగాధాలు,
ఓడరేవులు, చిన్న నదులు, చిన్న సముద్ర శాఖలు మొదలై
నవవి భూభాగ జలాలకు సంబంధించినది. రాష్ట్రాలకు
చెరువులో చిన్న భూభాగం, లేదా కేంద్రపాలిత ప్రాంతా
లకు చెరువులో చిన్న భూభాగం వాటి పరిధిక్రిందకు
వస్తాయి.

(i) భూభాగములో సరఫరా దారుడు ఉంటే: ఏ
భూభాగంలో సరఫరా దారుడు ఉంటాడో ఆ రాష్ట్రానికి
సంబంధించిన సరఫరాగా భావిస్తారు.

(ii) సరఫరా ప్రదేశము భూభాగం అయితే: సరఫరా
ప్రదేశము భూభాగం అయితే ఆ రాష్ట్రానికి సంబంధించి
సరఫరాగా భావించబడును.

భూభాగ జలాలకు ఉదాహరణగా అండమాన్ నికోబార్
దీవులు, లక్షద్వీప్, కచ్ ప్రాంతమును చెప్పుకోవచ్చును.

5) సరఫరా ప్రదేశము అనగా నేమి? (లేదా) GST లో
సరఫరా ప్రదేశమును నిర్ణయించు అంశాలను తెలుపండి?

A) GST చట్టము గమ్య ఆధారిత పన్ను పై ఆధార
పడి అమలు చేయబడినది. అనగా వస్తువులు
మరియు సేవలు ఎక్కడ చివరగా వినియోగిస్తారో
ఆ ప్రదేశములోనే పన్ను విధించబడుతుంది.

వస్తువు లేదా సేవల వినియోగాన్ని ఆధారంగా చేసుకుని సరఫరా ప్రదేశము నిర్ణయింపబడుతుంది. సరఫరా ప్రదేశము రెండు రకాలను కలిగి వుంటుంది. (i) వస్తువుల సరఫరా ప్రదేశము మరియు (ii) సేవల సరఫరా ప్రదేశము. వీనిని ఈ క్రింది diagram ద్వారా చూడవచ్చును.

సరఫరా ప్రదేశము

- వస్తువు సరఫరా ప్రదేశము
  - భారత దేశములో వస్తు సరఫరా జరిగితే
  - మూడవ వ్యక్తి ఆదేశాల ప్రకారంగా వస్తు సరఫరా జరిగితే
  - సరఫరా సందర్భంలో వస్తువుల చలనం లేనప్పుడు
  - వస్తువుల సమీకరణ లేదా స్థాపన ప్రదేశము
  - షాకర్యాను సారం వస్తువుల సరఫరా
  - దిగుమతి మరియు ఎగుమతుల సరఫరా ప్రదేశము
- సేవల సరఫరా ప్రదేశము

I వస్తువు సరఫరా ప్రదేశము: IGST చట్టము 2017 Section 10 ప్రకారము వస్తువుల పై GST ని విధించడానికి సరఫరా ప్రదేశాన్ని నిర్ణయించడాన్ని సరఫరా ప్రదేశం అని అంటారు. ఇది క్రింది రకాలను కలిగి వుంటుంది.

(i) భారత దేశములో వస్తు సరఫరా జరిగితే: IGST చట్టము 2017 Section 10 (1) ప్రకారము వస్తువుల

ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశానికి వస్తువుల చలనం జరిగినప్పుడు దానిని సరఫరా అని అంటారు. ఏ ప్రదేశములో వస్తువుల సరఫరా (లేదా ముగింపు ప్రదేశంలో చలనం) లేదా చలనం ఆగిపోతుందో దానిని సరఫరా ప్రదేశము అని అంటారు. దాని ఆధారముగా GST లేదా SGST లేదా CGST లేదా IGST లేదా UGST విధించబడుతుంది.

(ii) మూడవ వ్యక్తి ఆదేశాల ప్రకారం వస్తువుల సరఫరా చేసినప్పుడు: Section 10(1)(b) ప్రకారం వస్తువుల పంపిణీ మూడవ వ్యక్తి ఆదేశాల ప్రకారం లేదా agent, consignee ద్వారా జరిగినప్పుడు మూడవ వ్యక్తి ఉన్న ప్రదేశములో పన్ను విధించబడుతుంది.

ఉదా: రాము ఢిల్లీలో ఉండి రాజును (ఢిల్లీలో ఉంటాడు) సప్లయి దారుడుని సరుకును హైదరాబాదు సప్లయి చేయమని ఆదేశించినప్పుడు రాము మూడవ వ్యక్తి అవుతాడు. అతను ఉన్న ప్రదేశములో GST లేదా IGST విధింపబడుతుంది.

(iii) సరఫరా సందర్భంలో వస్తువుల చలనం లేనప్పుడు: వస్తువుల సరఫరా సందర్భంలో వస్తువుల చలనం లేనప్పుడు ఆ వస్తువులు ఉన్న ప్రదేశాన్ని సరఫరా ప్రదేశముగా తీసుకోవాలి.

(iv) వస్తువుల సమకరణ లేదా వస్తువుల స్థాపన ప్రదేశము: వస్తువుల సరఫరా ఏ ప్రదేశము నుండి జరిగినప్పటికి వాటికి సమకరణ లేదా స్థాపన ప్రదేశమును సరఫరా ప్రదేశముగా తీసుకోవాలి.

(v) వాహనము లోపల వస్తువుల సరఫరా: ప్రయాణికుల కొరకు రైలు విమానాల ద్వారా వస్తువుల సరఫరా జరిగినప్పుడు ఏ ప్రదేశంలో అయితే అందులోని రైలు లేదా విమానం లోకి ఎక్కిస్తారో ఆ ప్రదేశాన్ని సరఫరా ప్రదేశముగా తీసుకోవాలి.

(vi) ఎగుమతి మరియు దిగుమతుల సరఫరా ప్రదేశము: వస్తువుల ఎగుమతి మరియు దిగుమతులు భారతదేశం లోపల మరియు వెలుపల జరిగినప్పుడు ఆ ప్రదేశమును సరఫరా ప్రదేశముగా తీసుకోవాలి.

B. సేవల సరఫరా ప్రదేశము: IGST చట్టము 2017 Section 12 సేవలను అందించు సరఫరాదారుడు మరియు సేవలను పొందు వ్యక్తులు ఒకే ప్రదేశంలో లేదా రాష్ట్రములో వుంటే దానిని సరఫరా ప్రదేశముగా భావిస్తారు.

సరఫరాదారుడు లేదా సేవలను పొందే వ్యక్తి భారత దేశము వెలుపల వున్నట్లయితే సరఫరా ప్రదేశాన్ని సేవలు పొందిన వ్యక్తుల ప్రదేశాన్ని తీసుకోవాలి.

# UNIT – V



## వస్తు సేవల సరఫరా సమయము

సరఫరా అనగా నేమి? GST చట్టము క్రింద సరఫరా పరిధిని తెలుపండి?


UNIT - II లో 12 వ Question Answer.

ఓచర్ల ద్వారా వస్తువుల సరఫరా జరిగినప్పుడు సరఫరా సమయమును ఏ విధముగా నిర్ణయిస్తారు? (లేదా) GST లో పన్ను సంభవమును వివరించండి? (లేదా) GST లో సరఫరా సమయమునకు సంబంధించిన నియమాలను తెలపండి? (లేదా) వెనుక వసూలు పద్ధతిలో వస్తు సేవల సరఫరా సమయమునకు సంబంధించిన నియమాలను వివరించండి?

పన్ను సంభవము అనగా పన్ను చెల్లింపు సందర్భంలో ఏర్పడు పన్ను అని అర్థము. పన్ను చెల్లింపు సమయంపై పన్ను సంభవము ఆధారపడి వుంటుంది. ఇది వస్తు సేవల సరఫరాను ఆధారముగా చేసుకొని పన్నును విధించడం జరుగుతుంది. CGST చట్టము 2017 Sec 12 వస్తువుల సరఫరా సమయాన్ని, CGST చట్టము 2017 Sec 13 సేవల సరఫరా సమయాన్ని తెలియచేస్తుంది. అందువలన సరఫరా సమయము అనేది పన్ను సంభవములో చాలా ముఖ్యమైన అంశముగా చెప్పుకొనవచ్చును.

సరఫరా సమయము : GST క్రింద చెల్లించవలసిన పన్ను
సరఫరా సమయము పైన ఆధారపడి వుంది. CGST చట్టము 2017
Section 12 లో వస్తువుల సరఫరాకు సమయమును సంబంధించిన క్రింద
నియమాలను diagram రూపములో వివరించారు.

I. వస్తువుల సరఫరా సమయము :




1. ముందు వసూలు వస్తువుల సరఫరా సమయము : దీని పన్ను చెల్లించవలసిన బాధ్యత సరఫరాదారుడు పైన వున్న CGST చట్టము 2017 Sec 2(2) ప్రకారము వస్తువుల సరఫరా సమయము క్రింది తేదిలలో ముందు తేదిని కలిగి వుంటుంది.

i) సరఫరాదారుడు Invoice ను జారీ చేసిన తేది (లేదా)

ii) సరఫరాదారుడు Invoice ను జారీ చేయడానికి నిర్ణయించిన చివరి తేది (లేదా)

iii) సరఫరాదారుడు సొమ్ము వసూలైన తేది

2. వెనుక వసూలు వస్తువుల సరఫరా : వెనుక వసూలు వస్తువుల సరఫరాలో పన్ను చెల్లింపు బాధ్యతను సరఫరాదారుడు కాకుండా వస్తువులను పొందిన వ్య

వుంటుంది. CGST చట్టము 2017 Sec 12(3) ప్రకారము పన్ను వసూలు పద్ధతిలో ఈ క్రింది తేదీలలో ముందు తేదీని పన్ను చెల్లించవలసి వుంటుంది.

i) సరుకును పొందిన తేది

ii) సరుకుకు సంబంధించి సొమ్ము చెల్లించిన తేది లేదా బ్యాంకులో డిపాజిట్ చేసిన తేది.


iii) Invoice లేదా మరే ఇతర document లను జారీ చేసిన 30 రోజులు గడిచిన వెంటనే తరువాత తేది.

ఓచర్ల ద్వారా వస్తువుల సరఫరా: ఓచర్ల ద్వారా వస్తువుల విక్రయం కొనుగోలు జరిగితే దానిని ఓచర్ల ద్వారా వస్తువుల సరఫరా అంటారు. CGST చట్టము Sec 12(4) ప్రకారం సరఫరా సమయము ఓచర్ల ద్వారా నిర్ణయించబడుతుంది. దీనిలో రెండు విధానాలు ఉన్నాయి.

1. ప్రత్యేకమైన వస్తువుల కొరకు ఓచర్లను జారీ చేస్తే సరఫరా సమయమును ఓచర్ల జారీ తేదీని తీసుకొనవలెను.
2. వివిధ సంస్థలలో వస్తువులను కొనుగోలు చేయుటకు కొనుగోలుదారునికి సౌకర్యములను కల్పించి ఓచర్లను జారీ చేస్తే, ఓచర్ల వినిమయ తేదిని సరఫరా సమయముగా తీసుకొనవలెను.

మిగిలిన అంశాలు: CGST చట్టము Sec 12(2), Sec 12(3), Sec 12(4) లో రానటువంటి అంశాలు మిగిలిన అంశాలు CGST చట్టము Sec 12(5) క్రింద వస్తుంది.

II. సేవల సంబంధించిన సరఫరా సమయము : CGST చట్టము 2017 Section 13 లో సేవలకు సంబంధించిన సరఫరా సమయము వివరాలను పొందు పరిచారు. దీనిని క్రింది diagram ద్వారా చూడవచ్చును.




1. ముందు వసూలు సేవల సరఫరా సమయము : CGST చట్టము 2017 Sec 13(2) ప్రకారము ఈ క్రింది తేదీల ముందు తేదీని సరఫరా సమయముగా తీసుకొనవలెను
   - i) Invoice జారీ చేసిన తేది
   - ii) సేవలను అందించిన తేది
   - iii) సరఫరా గ్రహీత పుస్తకాలలో నమోదు చేసిన

2. వెనుక వసూలు సేవల సరఫరా సమయము : CGST చట్టము 2017 Sec 13(3) ప్రకారము ఈ క్రింది తేదీల ముందు తేదీని సరఫరా సమయముగా తీసుకొనవలెను
   - i) సరుకును పొందిన తేది
   - ii) సరుకుకు సంబంధించి సొమ్ము చెల్లించిన తేది

బ్యాంకులో డిపాజిట్ చేసిన తేది

iii) Invoice లేదా మరే ఇతర Document లను జారీ చేసిన 30 రోజులు గడిచిన వెంటనే చెల్లింపు తేది.

3. ఓచర్ల ద్వారా సేవల సరఫరా: ఓచర్ల ద్వారా సేవల సరఫరా జరిగినప్పుడు CGST చట్టము 2017 Sec 13(4) లో వివరాలను పొందుపరచబడి ఉంటుంది. ఇది రెండు రకాలుగా ఉంటుంది.

i) ప్రత్యేక సేవలను సరఫరా చేయుటకు ఓచర్లను జారీ చేస్తే, జారీ చేసిన తేదిని సరఫరా సమయముగా తీసుకొనవలెను.

ii) వివిధ సంస్థల సేవల కొరకు ఓచర్లను జారీ చేస్తే ఓచర్ల విమోచన తేదిని సరఫరా సమయముగా తీసుకొనవలెను.

4. మిగిలిన అంశాలు: CGST చట్టము 2017 Sec 13(2), Sec 13(3), Sec 13(4) క్రింద రానటువంటి అంశాలను మిగిలిన అంశాలు. Sec 13(5) లో పొందుపరచారు.

3) సరఫరా విలువ అనగా నేమి? (లేదా) వ్యవహారాల విలువ అనగా నేమి? (లేదా) సరఫరా విలువను నిర్ణయించు నియమాలను తెలపండి? (లేదా) వ్యవహారాల విలువకు సంబంధించిన ఆవశ్యకాలను వివరించండి? (లేదా) లావాదేవీల విలువలో చేర్చబడిన అంశాలను వివరించండి?

A) GST విధానములో పన్ను విధింపులో ఏవిధమైన పన్ను
అనగా CGST లేదా SGST లేదా UTGST లేదా IGST
విధించాలా అనేది వస్తువు లేదా సేవల సరఫరా విలువపై
ఆధారపడి ఉంటుంది. వస్తువు లేదా సేవల సరఫరా విలువ
లెక్కించిన తరువాత ఏ విధమైన GST ను విధించాలి అనే
అంశము నిర్ణయించబడుతుంది. CGST చట్టము 2017 సెక్షన్
సరఫరా విలువకు సంబంధించిన అంశాలను కలిగి ఉంటుంది.
సరఫరా విలువను నిర్ణయించే అంశాలు: ఈ క్రింది అంశాలు
సరఫరా విలువను నిర్ణయిస్తాయి.

1. పన్ను విలువ నిర్ధారణలో వ్యవహారాల విలువ ఆధారం
వస్తు సేవల సరఫరా విలువను వ్యవహారాల విలువగా
చెప్పవచ్చును. సరఫరాదారుడు మరియు సరఫరా గ్రహీత
మధ్య జరిగే వ్యవహారాల విలువ ఆధారముగా పన్ను
లెక్కించబడుతుంది.

2. చెల్లించిన లేదా చెల్లించాల్సిన ధర: వ్యవహారాల
అనగా సరఫరా గ్రహీత సరఫరాదారుడుకు చెల్లించిన
చెల్లించాల్సిన వస్తువు లేదా సేవలు లేదా రెండింటికి
సంబంధించిన మొత్తము పై ఆధారపడి ఉండును.

3. సరఫరాకు మరియు వసూలైన సొమ్ముకు సంబంధం
వస్తు సేవల సరఫరాకు మరియు సరఫరాదారుడు
వస్తు సేవల సరఫరాకు తీసుకున్న మొత్తముకు మధ్య
సంబంధము ఉండవలెను. ఒక వేళ సంబంధము
పోతే అది పన్ను విధించదగ్గ సరఫరా కాదు.

. సరఫరా జరిగిన స్వభావం : సరఫరా స్వభావమునకు సంబంధించిన మొత్తమును మాత్రమే వ్యవహారాల విలువగా పరిగణించవలెను.

. ధర ఏకైక ప్రతిఫలము : సరఫరాకు ధర ఏకైక ప్రతిఫలం కాదు మరియు సరఫరాదారు అంశాలు ప్రస్తుతమైతే దాని వ్యవహారాల విలువకు పరిగణించవలెను.

. సరఫరాదారుడు మరియు సరఫరా గ్రహీత మధ్య సంబంధం లేని వ్యవహారాల విలువ : సరఫరాదారుడు మరియు సరఫరా గ్రహీత మధ్య సంబంధం లేని వ్యవహారాల విలువను తీసుకొనవలెను.

సరఫరా విలువ లేదా వ్యవహారాల విలువలో ప్రస్తు వివిధ అంశాలను తెలపండి?

CGST చట్టము 2017 Section 15 లో వ్యవహారాల విలువ లేదా సరఫరా విలువలో ప్రస్తు వివిధ అంశాల గురించి తెలపబడి నది. ఆ అంశాలు క్రింది విధముగా ప్రస్తులు.

. పన్నులు : పన్నులు, సుంకాలు, సెస్‌లు, ఫీజులు మరియు చార్జీలు ఇతర చట్టాల ప్రకారం విధించినప్పుడు.

. ధర : సరఫరాదారుడు సరఫరాకు సంబంధించి ఏదైన మొత్తమును లేదా ధరను చెల్లించవలసి వచ్చినప్పుడు దానిని ధర అని అంటారు.

. సందర్భోచిత ఖర్చులు : వస్తుసేవల సరఫరాకు సంబంధించిన ఖర్చులు కమీషన్, పాకింగ్ మొదలగునవి సప్లయర్ చెల్లించినప్పుడు వాటిని సందర్భోచిత ఖర్చులు

4. జరిమానా, వడ్డీ : సరఫరాకు సంబంధించి జరిగే చెల్లింపు ఆలస్యం వలన విధించిన జరిమానా, ఆలస్య రుసుము మొదలగునవి వ్యవహారాల విలువలో కలుపబడుతుంది.

5. రాయితీలు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాకుండా రాయితీ వస్తువుల ధరలు నేరుగా అనుసంధానం చేయబడినప్పుడు వ్యవహారాల విలువలో కలుపబడును.

6. డిస్కౌంటు : సరఫరా విలువలో డిస్కౌంటు చేర్చబడదు. డిస్కౌంటు వస్తువుల పైన లేదా బిల్లు పైన ఇచ్చినప్పుడు అది వ్యవహారాల విలువలో కలుపరు.

7. వ్యక్తి : సరఫరా విలువలో వ్యక్తి అనగా క్రింది సంబంధిత వ్యక్తులు.

i) ఒకరి వ్యాపారములో ఇంకొకరు అధికారులుగా లేదా డైరెక్టర్ గా వ్యవహరించినప్పుడు.

ii) న్యాయాత్మకముగా భాగస్వాములు అయినప్పుడు

iii) ఉద్యోగి మరియు యజమాని అయినప్పుడు

iv) ఒకే హిందూ అవిభక్త కుటుంబ సభ్యులైనప్పుడు

v) న్యాయాత్మక మైన వ్యక్తి

vi) ఏజెంటు లేదా పంపిణీదారుడు.

vii) సరఫరాదారుడు లేదా సరఫరా పొందిన వ్యక్తి ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా ఒకరినొకరు నియంత్రణ చేసుకొన్నప్పుడు.

ప్రశ్న Input Tax Credit ను నిర్వచించండి (లేదా) కొనుగోలు పన్నును తిరిగి పొందడం (ITC) ను ఉదాహరణలతో వివరించండి. (లేదా) ITC ను ఏ విధముగా ప్రవర్తింపజేస్తారో తెలుపండి? (or) GST లో ITC ను claim చేయుటకు వివిధ షరతులను తెలుపండి? (or) ITC కు సంబంధించి వివిధ నియమాలను వివరించండి?

Input Tax Credit అర్థము: Input Tax Credit అనేది ముందు చేసిన విలువ ఆధారిత పన్ను MODVAT (Modified Value Added Tax) నుండి ఆవిర్భవించినది. ఇది 1986లో ఉత్పత్తిదారులు ముడిపదార్థాలు కొనుగోలు చేయు సందర్భంలో చెల్లించిన పన్ను మినహాయింపు పొందుటకు ఏర్పాటు చేయబడినది. 2004 లో CENVAT (Central Value Added Tax) ను MODVAT స్థానములో ప్రవేశపెట్టారు. 2005 లో VAT (Value Added Tax) లేదా విలువ ఆధారిత పన్ను లో Input Tax Credit భావన ఆధారంగా ప్రవేశపెట్టారు. 2017 లో గూడ్స్ ఆధారిత పన్ను అయిన GST ను తీసుకు వచ్చారు. GST యొక్క ముఖ్య ఉద్దేశము పన్ను పై పన్ను భారము ను తొలగించడము.

ITC అనేది ఉత్పత్తిదారుడు ముడి వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు చెల్లించే కొనుగోలు పన్నును తిరిగి పొందే అవకాశము. దీనిని GST క్రింద నమోదు చేసుకొన్న పన్ను చెల్లింపుదారుడు IGST, CGST, SGST లేదా UTGST నుండి పొందవచ్చును.